ప్రజాశక్తి

ఆదివారం 28 మే 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు





ఫలించని ప్రయత్నాలు



- కమిషనర్‌గా డిఎంఎ కోటేశ్వరరావు
- బిల్లుల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ వచ్చేనా
- అపార్టుమెంట్‌లకు అనుమతిపై మీమాంస

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు నగర పాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్‌గా రాష్ట్ర మునిసిపల్ పరిపాలనశాఖ డైరక్టర్ (డిఎంఎ) పి.కోటేశ్వరరావు నియమితులయ్యారు. ఈమేరకు ఈశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీలక్ష్మీ శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్రం మొత్తం అన్ని మునిసిపాలిటీలపై పరిపాలన డైరక్టరుగా ఉన్న ఆయనకు గుంటూరు కార్పొరేషన్ బాధ్యతలను కూడా అదనంగా అప్పగించారు. కమిషనర్ కీర్తి చేకూరి శెలవుపై వెళ్లడంతో ఆమె తిరిగి విధుల్లో చేరే వరకు కొనసాగాలని కోటేశ్వరరావుకు ప్రభుత్వం సూచించింది. కీర్తి చేకూరి శెలవులో వెళితే తమకు అనుకూలమైన అధికారిని ఇన్‌ఛార్జి కమిషనర్‌గా నియమించుకుని పెండింగ్‌లో ఉన్న బిల్లులు, ఇతర అంశాలపై సానుకూలంగా నిర్ణయం వచ్చేలా చూడవచ్చునని ఆశించిన గుంటూరు ప్రజా ప్రతినిధులకు అంచనాలు తలకిందులు అయ్యాయి. జాయింట్ కలెక్టర్ రాజకుమారి, అదనపు కమిషనర్ పి.రోజా ఇన్‌ఛార్జి బాధ్యతలు ఇవ్వాలని ప్రభుత్వ పెద్దల వద్ద ప్రయత్నాలు చేశారు. కానీ రాష్ట్ర ఉన్నతాధికారులు అంగీకరించలేదని తెలిసింది. ప్రధానంగా గత నెల వరకు జరిగిన పనులకు సంబంధించిన బిల్లులు పెద్ద ఎత్తున పెండింగ్‌లో ఉన్నాయి.ఈ పనుల్లో ఉన్న లోపాల వల్ల కమిషనర్ కీర్తి చేకూరి వీటిని చాలా కాలంగా పెండింగ్‌లోఉంచారు. అలాగే కొన్ని అపార్టుమెంట్లకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్(ఓ.సి) లు ఇవ్వాల్సి ఉంది. ఈవ్యవహారంలో కూడా టౌన్‌ప్లానింగ్ సెక్షన్‌లో పలువురు పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో కమిషనర్ వీటిని పెండింగ్‌లో ఉంచారు. గుంటూరు అపార్టుమెంట్‌ల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకుంటే కొంత మంది కార్పొరేటర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు పర్సంటేజ్‌లు అడుగుతున్నారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఈ అంశం ఇటీవల సిఎం కార్యాలయం వరకు చేరింది. అలాగే వివిధనిర్మాణాలు,లే అవుట్‌లు అనుమతిలపై వివాదాలు ఉన్నాయి. ఈ అంశంలో నగరంలో ప్రజా ప్రతినిధులకు, కార్పొరేటర్లకు మధ్య వివాదాలు ఏర్పడ్డాయి. అధికార పార్టీ కార్పొరేటర్లే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కొంతమంది కార్పొరేటర్లు కూడా పనుల్లో తమకు 5శాతం ఇవ్వాలని కాంట్రాక్టర్లను వత్తిడి చేస్తున్నారని నిఘావర్గాలు ఇప్పటికే ప్రభుత్వానికి నివేదించాయి. అభివృద్ధి

2లో

నాపరాళ్లకింద నలిగిపోయిన బతుకులు

- డ్రైవర్ నిద్రమత్తుతో పెనుప్రమాదం
- బాపట్ల జిల్లాలో రోడ్డు ప్రమాదం
- పల్నాడు జిల్లా క్వారీ కార్మికులు దుర్మరణం
- మృతులు ముగ్గురూ పసర్లపాడు గ్రామస్తులు



పఠాన్ వలి (45) (ఫైల్)



సి చెన్నకేశవులు(40)

ప్రజాశక్తి-రేపల్లె, రెంటచింతల

పొట్టకూటి కోసం పొరుగు జిల్లాకు వెళ్లిన కూలీలను మృత్యువు రోడ్డు ప్రమాదం రూపంలో కబళించింది. రోజు మాదిరిగా నాప రాయి లోడింగ్, అన్లోడింగ్ పనులకు వెళ్లిన కార్మికులు పనులు ముగించుకుని తిరిగి వస్తారని ఎదురు చూస్తున్న కుటుంబ సభ్యులకు పెను విషాదాన్ని మిగిల్చారు. నాపరాళ్లలోనే తమ మత్యువు పొంచి ఉందన్న విషయం తెలియని కార్మికులు వాటిపై పడుకుని కునుకు తీశారు. తెల్లవారు జామున లారీ ప్రమాదానికి గురి కావటంతో ముగ్గురి ప్రాణాలు నాపరాళ్ల మధ్య నలిగి పోయాయి. ఈ ప్రమాదంలో రెంటచింతల మండలం గోలి గ్రామంలోని నాపరాయి క్వారీలో రోజువారీ వేతన కార్మికులుగా పనిచేసే పసర్లపాడు గ్రామానికి చెందిన పఠాన్ వలి(35) చింతమల్ల చెన్నకేశవల్లు (40) కొనకంచి సాంబశివరావు(60) ప్రాణాలు కోల్పోగా, లారీ క్యాబిన్‌లో ఉన్న మరో ముగ్గురు తీవ్ర గాయాలపాలయ్యారు. సమాచారం అందుకున్న పట్టణ సీఐ విజయ చంద్ర, తాసిల్దార్ మల్లికార్జునరావు సంఘటన స్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం పల్నాడు జిల్లా రెంటచింతల మండలం పసర్లపాడు గ్రామానికి చెందిన నాపరాయి లోడింగ్ కార్మికులు రోజు మాదిరిగానే శనివారం తెల్లవారు జామున క్వారీ లోడింగ్ పనులకు వెళ్లారు. ఎపి27 టిఎ 2478 నెంబరు లారీ బాపట్ల జిల్లా రేపల్లెకు నాపరాయి లోడ్‌తో బయటు దేరింది. ఈ క్రమంలో రేపల్లె మండల పరిధిలోని రావిఅనంతవరం గ్రామ సమీపంలో అదుపుతప్పి రోడ్డు ప్రక్కనే ఉన్న కాల్వలోకి దూసుకుపోయింది. ఈ ప్రమాదం జరిగే సమయంలో లారీ క్యాబిలో ముగ్గురు వ్యక్తులు ఉండగా, లారీ పై భాగంలో

2లో



నాపరాళ్ల కింద నుండి మృతదేహాన్ని తీస్తున్న పోలీసులు



కె సాంబశివరావు (60)

రేపటి నుండి పాలీసెట్ కౌన్సెలింగ్

8లో

29న నిధి ఆప్కే నిఖత్

ప్రజాశక్తి-గుంటూరు

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి గుంటూరు, ప్రకాశం, కృష్ణా, ఎన్‌టిఆర్, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో ఈనెల 29న నిధి ఆప్కే నిఖత్ నిర్వహించనున్నట్లు ప్రావిడెంట్ ఫండ్ ప్రాంతీయ కమిషనర్-2 ఇంద్రనీల్ ఘోష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున ఆయా జిల్లాల్లోని యజమానులు, పెన్షనర్లు ఈ సమావేశాలకు హాజరు కావాలని కోరారు. గుంటూరు జిల్లాకు తాడేపల్లి, కుంచనపల్లిలోని అరవింద హైస్కూల్లో, కృష్ణా జిల్లా వారికి పామర్రులోని సంధ్య ఆక్వా ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో, ప్రకాశం జిల్లా వారికి ఒంగోలులోని కర్నూలు రోడ్డు, శాంతినికేతన్ హైస్కూల్లో, ఎన్‌టిఆర్ జిల్లా వారికి జగ్గయ్యపేటలోని రామ్‌కో సిమెంట్ కంపెనీ సమావేశ మందిరంలో, బాపట్ల జిల్లాకు ఎన్‌ఎస్‌ఎల్ టెక్స్‌టైల్ సమాశ మందిరంలో, పల్నాడు జిల్లాకు సత్తెనపల్లి బైపాస్‌లోని ఎస్‌విఆర్ డిగ్రీ కాలేజిలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకూ నిధి ఆప్కే నిఖత్ నిర్వహిస్తామన్నారు. యజమానులు అందరూ హాజరు కావాలని, ఫిర్యాదుల ఏమైనా ఉంటే తెలియజేయాలన్నారు.

ఉపాధి కార్మికుల సమస్యల పరిష్కారానికి

రేపు కలెక్టరేట్ వద్ద ధర్నా జయప్రదం చేయండి

వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కె.రోశయ్య, ఎ.లక్ష్మేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-నరసరావుపేట

ఉపాధి హామీ పథకంలో మేట్ల వ్యవస్థ కొనసాగించాలని బడ్జెట్‌లో నిధుల పెంపు తదితర డిమాండ్లతో వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నరసరావుపేటలోని కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం పల్నాడు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అనుముల లక్ష్మేశ్వర రెడ్డి, కారుచోల రోశయ్య పిలుపునిచ్చారు. పల్నాడు విజ్ఞాన కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. తమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 4 నుండి 26 వరకు ఉపాధి హామీ పథకం రక్షణకై పని ప్రదేశాల్లో కార్మికుల సమస్యలను పరిశీలించామన్నారు. ఈసదందర్భంగా ఉపాధి కూలీలు పలు సమస్యలు తమ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా జరుగుతుందని తెలిపారు.

జిల్లాలోని 23 మండలాలలో 68 గ్రామాల్లో ఉపాధి హామీ పని ప్రదేశాలను తమ సంఘ కార్యకర్తలు సందర్శించారని, కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని దెబ్బతీయటానికి ఏ విధంగా కుట్ర చేస్తున్నదో 4 వేల కరపత్రాలు ప్రచురించి పంపిణీ చేశామన్నారు. సోషల్ మీడియా ద్వారా అన్ని మండలాలలో ప్రచారం నిర్వహించామని 12 మండలాలలోని 36 గ్రామాలలో బైక్ యాత్ర ద్వారా మైక్ ప్రచారం నిర్వహించామని తెలిపారు. గత ఐదారు వారాలుగా ఉపాధి హామీ పనులు జిల్లాలో చురుగ్గా జరుగు తున్నాయని, వేతనాల చెల్లింపు సకాలంలో జరగటం లేదని కూలీలు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం యాప్‌తో ఆధార్ లింకింగ్ జరగకపోవడం, తదితర సాంకేతిక కారణాలతో గతంలో ఉన్న అనేక జాబ్ కార్డులు డిలీట్ అయిపోయాయని చాలా చోట్ల జాబ్ కార్డులు లేవు కనుక

2లో



మాట్లాడుతున్న రోశయ్య, లక్ష్మేశ్వరరెడ్డి

పురుగుమందు తాగిన కౌలు రైతు మృతి

ప్రజాశక్తి-ఫిరంగిపురం

మూడు ఎకరాలు కౌలుకు తీసుకుని మల్లెతోట వేసిన యువ కౌలురైతుకు వరుసగా నష్టం రావడంతో చేసిన అప్పులు తీర్చే దారిలేకపోవడంతో శుక్రవారం పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. . పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని హౌస్ గణేష్ గ్రామానికి చెందిన కొమ్మనబోయిన గంగయ్య (36) అదేగ్రామినికి చెందిన రైతు వద్ద కౌలుకు పొలం తీసుకున్నాడు. రెండేళ్ల నుండి మల్లె తోటకు మందుగలకు గాను షుమారు రూ.5లక్షలు అప్పులు చేశాడు. అప్పులవాళ్ల వత్తిడి తట్టుకోలేక, తీర్చే దారిలేకపోవడంతో ఇంటిలోనే పురుగుమందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు 108లో తరలించారు. పరిస్థితి విషమించి అదే రోజు రాత్రి కౌలు రైతు గంగయ్య మృతి చెందాడని వైద్యులు తెలిపారు. గంగయ్యకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఉపాధి కార్మికులపై శీతకన్ను

వీక్షణం

8లో

పురుగుమందు తాగిన కౌలు రైతు మృతి

ప్రజాశక్తి-ఫిరంగిపురం

కౌలుకు తీసుకుని మల్లెతోట వేసిన యువ కౌలురైతుకు వరుసగా నష్టం రావడంతో చేసిన అప్పులు తీర్చే దారిలేకపోవడంతో శుక్రవారం పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. . పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని హౌస్ గణేష్ గ్రామానికి చెందిన కొమ్మనబోయిన గంగయ్య (36) అదేగ్రామినికి చెందిన రైతు వద్ద కౌలుకు పొలం తీసుకున్నాడు. రెండేళ్ల నుండి మల్లె తోటకు మందుగలకు గాను షుమారు రూ.5లక్షలు అప్పులు చేశాడు. అప్పులవాళ్ల వత్తిడి తట్టుకోలేక, తీర్చే దారిలేకపోవడంతో ఇంటిలోనే పురుగుమందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు 108లో తరలించారు. పరిస్థితి విషమించి అదే రోజు రాత్రి కౌలు రైతు గంగయ్య మృతి చెందాడని వైద్యులు తెలిపారు. గంగయ్యకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఫలించని ప్రయత్నాలు

(మొదటి పేజీ తరువాయి)

పనుల్లోకార్పొరేటర్లు, ప్రజాప్రతినిధుల వాటాలపై నగరంలో ఇప్పటికే పెద్ద ఎత్తున దుమారం చెలరేగింది. గాంధీ పార్కు ఆధునీకీకరణకు రూ.5కోట్ల వెచ్చించడంపై కూడా ఆరోపణలు వచ్చాయి. నగరంలో జరుగుతున్న నిర్మాణాల్లో నిబంధనలు ఉల్లఘిస్తే నోటీసులు ఇచ్చి జరిమానాల ద్వారా కార్పొరేషన్‌కు ఆదాయం కల్పించాల్సిన అధికారులు కార్పొరేటర్ల ద్వారా సంబంధిత యజమానులను బెదిరింప చేసి పెద్ద ఎత్తున సొమ్ములు దండుకుంటున్నారు.మరో వైపు నగరంలో ప్రజా ప్రతినిధులుకొంత మంది బినామీ పేర్లతో పనులు దక్కించుకుంటున్నారని తమకు ఏమీ ఉండటం లేదని పలువురు కార్పొరేటర్లు వాపోతున్నారు. మొత్తం మీద కార్పొరేషన్‌లో అవినీతి అక్రమాలు సిఎం కార్యాలయానికి ఎప్పటికప్పుడు ఫిర్యాదులు వెళ్తున్నాయి. కొంతమంది జగనన్నకు చెబుతాం కార్యక్రమంలో కూడా ఫిర్యాదులు చేస్తున్నారు.



అలరించిన నాటిక ప్రదర్శనలు

ప్రజాశక్తి-నాదెండ్ల



నటరత్న ఎన్టీఆర్ కళాపరిషత్ సాతులూరు వారి ఆధ్వర్యంలో జాతీయస్థాయి నాటికల పోటీలు శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు మొదటి నాటిక ఉషోదయ కళానికేతన్ కత్ర పాడు వారి ప్రక్షాళన, దర్శకత్వం చెరుకూరి సాంబశివరావు, ద్వితీయ నాటిక హర్ష క్రియేషన్స్ విజయవాడ వారి స్వర్ణకమలాలు, దర్శకత్వం కత్తి శ్యాం ప్రసాద్, తృతీయ నాటిక శృంగార వల్లభ ఆర్ట్స్ తిరుపతి కాకినాడ వారి, కబ్జా, దర్శకత్వం కోరుకొండ బ్రహ్మానందం నిర్వహించారు. కళాపరిషత్ వారి ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేశారు.

నేడు మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-తాడేపల్లి

పల్లెటూరు ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉండవల్లి వంశీ హైస్కూల్లో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ట్రస్టు ఫౌండర్ జొన్నా రాజేష్ తెలిపారు. శనివారం తాడేపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ వైద్యశిబిరంలో కళ్లు, దంత వైద్య నిపుణులు, మోకాళ్లు, ఎముకలు, మూత్రపంఇడాలు, కిడ్నీ సంబంధిత వైద్య నిపుణులు, షుగర్, జనరల్ వ్యాధులు, రక్తపరీక్షలతో పాటు పిల్లల వైద్య నిపుణులు కూడా పాల్గొంటారని తెలిపారు. ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు.

రేపు కలెక్టరేట్ వద్ద ధర్నా జయప్రదం చేయండి

(మొదటిపేజీ తరువాయి)

పనికి రానివ్వడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. కొత్త విధానంలో సైట్ సూపర్వైజర్లుగా చాలా చోట్ల కొంతమందిని ప్రకటించినప్పటికీ వారికి ఎలాంటి వేతనాలు ఇవ్వడం లేదని తమ బృందం దృష్టికి వచ్చిందన్నారు. పని ప్రదేశాలలో ప్రథమ చికిత్స బాక్సులు లేవని, మంచినీరు, నీడకు ఏర్పాట్లు కూడా లేవని తమ పరిశీలనలో తేలిందన్నారు. మండుటెండలో పనిచేస్తున్నారని, వడదెబ్బకు జిల్లాలో ఇప్పటికే దాచేపల్లి, చిలకలూరిపేట మండలాలలో ఇద్దరు చనిపోయారని తెలిపారు.

ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరచడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న బడ్జెట్ కోతలు, ఎన్ ఎం ఎం యస్ యాప్ (నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం) పేరుతో విధిస్తున్న నిబంధనలను కూలీలు బేషరతుగా వ్యతిరేకిస్తున్నారని ఈ పర్యటనలో తమకు అర్థమైందన్నారు. మేట్ల వ్యవస్థ కొనసాగించాలని, ఉపాధి కూలీలు ఏరోజు చేసిన పనికి ఆ రోజే కొలతలు తీసి ఎంత వేతనం పడిందో నిర్ధారించి వేతనాలు చెల్లించే విధానం తీసుకురావాలని కూలీలు కోరుతున్నారన్నారు. వ్యవసాయం గిట్టుబాటు కాక, అన్ని వనరులు ఉన్నప్పటికీ పల్నాడు జిల్లాలో రెండు లక్షల ఎకరాల దాకా ఈ ఖరీఫ్, రబీ సీజన్లో ఏ పైరు వేయకుండా ఉండిపోయాయని, అలాగే పల్నాడు జిల్లా ఏర్పడిన తర్వాత జిల్లా మొత్తాన్ని అర్బన్ ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం పుంజుకున్నదన్నారు. దీంతో సారవంతమైన సాగు భూముల్ని అక్రమంగా వ్యవసాయ యేతర భూములుగా చూపి ఇళ్ల ప్లాట్లుగా మారుస్తున్నారని, అనుమతులు లేకుండా రియల్ ఎస్టేట్ వెంచర్స్ వేస్తున్నారని, దీనివల్ల మరో లక్ష ఎకరాల దాకా సాగు భూమి వ్యవసాయం నుంచి దూరం అవుతుందన్నారు. జిల్లాలో ఉన్న సాగుభూమి 9 లక్షల ఎకరాలు కాగా అందులో మూడు లక్షల ఎకరాలు ఈ విధంగా ఏ పైరు వేయని భూములుగా మారిపోతే మిగిలేది కేవలం ఆరు లక్షల ఎకరాల సాగుభూమి మాత్రమేనని తెలిపారు. ఇవన్నీ కూడా పరోక్షంగా వ్యవసాయ కూలీలకు ఉపాధిని దెబ్బతీస్తున్నాయని, వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ పెరుగుతున్న నేపథ్యంలో ఉపాధి హామీ పథకం యొక్క ప్రాధాన్యత పెరిగిందని తెలిపారు.

పల్నాడు జిల్లాలో సుమారు రెండున్నర లక్షల జాబ్ కార్డుల ద్వారా 5 లక్షల మంది వ్యవసాయ కూలీలు ఉపాధి హామీ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని, ఇది వలసలు నివారించడానికి ఎంతో తోడ్పడుతుందని లక్ష్మీశ్వర రెడ్డి తెలిపారు. గత ఏడాది 78 లక్షల మందికి పని దినాలు జిల్లాలో కల్పించగా, ఈ 45 లక్షల మందికి పని దినాలకు నిధులు మంజూరు అయ్యాయన్నారు.జిల్లాలో అర్హులైన 2.50 లక్షల కుటుంబాలకు గత ఏడాది సగటున 40 పని దినాలు కల్పించగా ఈ ఏడాది 22 పని దినాలకు మాత్రమే సరిపోయే బడ్జెట్ కేటాయించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఉపాధిహామీ చట్ట ప్రకారం అర్హులందరికీ 100 రోజుల పని హక్కు కల్పించాలంటే పల్నాడు జిల్లాకు రూ 600 కోట్ల కేటాయించాలని డిమాండ్ చేశారు. దళితులు గిరిజనులలో 80శాతం వ్యవసాయ కార్మికులు ఉన్నారని జనాభా నిష్పత్తి ప్రకారమే వారికి ఉపాధి కల్పిస్తున్నారని, వారికి రెట్టింపు పని దినాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేతనాల పెండింగ్ లేదని అధికారులు చెబుతున్న మాటలలో వాస్తవం లేదన్నారు. సాంకేతిక కారణాలతో గత ఏడాది చేసిన పనికి కూడా డబ్బులు రాలేదని కూలీలు ఆరోపించారని వారు తెలిపారు.

పే స్లిప్పులు ఇవ్వనందువల్ల రోజువారి వేతనం ఎంత పడుతున్నది కూడా కూలీలకు తెలియడం లేదని వారు విమర్శించారు. వందరోజుల పని హక్కు పూర్తి చేసుకున్న కుటుంబాలు కేవలం 3370 మాత్రమే గత సంవత్సరం ఉన్నాయని, ఈ సంవత్సరం ఆ సంఖ్య 26 కుటుంబాలకు మాత్రమే ఇప్పటి వరకు పూర్తయిందని వారు తెలిపారు. పేద రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే హార్టికల్చర్ శాఖ ద్వారా పండ్ల తోటలు పెంచుకోవడానికి తగినంత ప్రోత్సాహం ఇవ్వడం లేదని, బిల్లులు సకాలంలో చెల్లించడం లేదని, అలాగే రహదారుల వెంట మొక్కలు పెంపుదలకు మంచి పథకాలు ఉన్నప్పటికీ అమలు చేయడంలో అధికారులు విఫలం అవుతున్నారని వారు తెలిపారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో టిసిఎస్ విధానంలో జాబ్ కార్డుల నమోదు సక్రమంగా జరిగిందని, కానీ ఇప్పుడు నేషనల్ ఇన్ఫర్మేషన్ సెంటర్‌కి అనుసంధానం చేయడం వల్ల అనేకమంది జాబ్ కార్డులు తొలగించబడ్డాయని, సుమారు జిల్లాలో 50వేల మందికి ఆధార్‌తో లింక్ కాలేదని, 50వేల మంది జాబ్ కార్డులు కోల్పోయిన వారిని పనులకు రానివ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం పేరుతో పథకాన్ని నీరు కార్చాలనే కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ పథకాన్ని రక్షించుకోవడం కోసం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కూలీలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన తెలిపారు. ఈ పథకంలో పని దినాలు 200 కి, రోజువారి వేతనం 600 రూపాయలకు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మర్ అలవెన్సులు ఇవ్వాలని, మేట్ల వ్యవస్థ కొనసాగించాలని, మేట్లు లేదా సైట్ సూపర్వైజర్లకు ఒక మనిషి చేత పని చేయించినందుకు రోజుకు రూ.పది అలవెన్స్ ఇవ్వాలని, ఫస్ట్ ఎయిడ్ బాక్సులు, టెంట్లు ప్రతి ఒక్క చోట ఏర్పాటు చేయాలని, ఉపాధి కూలీలందరికీ ప్రమాద బీమా, జీవిత బీమా కల్పించాలని, తదితర డిమాండ్లపై మే 29వ తేదీ జరిగే కలెక్టరేట్ ధర్నా కార్యక్రమానికి ఉపాధి హామీ మేట్లు, కూలీలు సంతకాలతో కూడిన మహాజర్లు తీసుకొని పెద్ద సంఖ్యలో తరలి రావాలని వారు విజ్ఞప్తి చేశారు.



నాపరాళ్లకింద నలిగిపోయిన బతుకులు



నాపరాళ్ల పైన మరో ముగ్గురు కార్మికులు ఉన్నారు. డ్రైవర్ నిద్ర మత్తు కారణంగా లారీ కాల్వలోకి దూసుకు వెళ్లే క్రమంలో రెండు పల్టీలు కొట్టి మామూలు స్థితిలోకి వచ్చిందన్నారు. ఈ ప్రమాదంలో లారీపైన ఉన్న రెంటచింతల మండలం పసర్లపాడు గ్రామస్తులు ముగ్గురిపై నాపరాళ్లు పడటంతో అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారని తెలిపారు. క్యాబిన్లో ఉన్న పశర్లపాడు కు చెందిన గుడిపల్లి చిన్న సుబ్బయ్యా, అదే గ్రామానికి చెందిన చల్ల చిన కాసాల, రెంటచింతల మండలం మిత్తగూడిపాడుకు చెందిన సైదారావులు తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం రేపల్లే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం గుంటూరు జిల్లా ఆసుపత్రికి తరలించి నట్లు తెలిపారు. ఈ ఘటనపై పోలీసుల కేసు నమోదు చేసుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. మృతుడు పఠాన్ వలికి భార్య నూర్జ, ఒక పాప ఉన్నారు. చింతమల్ల చెన్నకేశవులుకు భార్య, నలుగురు ఆడపిల్లలున్నారు. వీరిలో ఒకరికి వివాహం అయ్యింది. కొనకంచి సాంబశివరావుకు భార్య అరుణ, ఒక పాప, బాబు ఉన్నారు. మృతులందరూ నిరుపేదలని ప్రభుత్వం బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నారు.

సిఐ విజయ చంద్ర సేవలు అభినందనీయం

మండలంలోని రావి అనంతవరం గ్రామ సమీపంలో నాప రాయి లోడ్ లారీ ప్రమాదానికి గురైందనే సమాచారం అందుకున్న పట్టణ సిఐ విజయచంద్ర హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ పరిస్థిని గమనించి, వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఎక్కడ ఆలస్యం కాకూడదనే ఉద్దేశ్యంతో క్షతగాత్రులను ప్రైవేట్ అంబులెన్స్ ల ద్వారా గుంటూరు వైద్యశాలకు తరలించారు. నాపరాళ్ల మీద పడి మరణించిన కార్మికుల కొరకు పంట కాల్వలోకి సిఐ విజయ చంద్ర దిగి వెతుకులాట ప్రారంభించారు. ఒక్కొక్క నాప రాయిని తొలగించుకుంటు మూడు మృతదేహాలను వెలికి తీశారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో ఉన్న ఏ ఒక్కరు నాపరాళ్ల క్రింద ఉన్న మృతదేహాలను తీయటానికి రాలేదు. సిఐ మరో ముగ్గురు సిబ్బంది కొన్ని గంటల పాటు శ్రమించి మృతదేహాలను మార్చురీకి తరలించారు. సిఐ విజయ చంద్ర చూపిన చొరవ ఆయన చేసిన కృషిని పలువురు అభినందించారు.

జెకెసి అర్జీలను గుణాత్మకంగా పరిష్కరించాలి

- జిల్లా ప్రత్యేక అధికారి ఇంతియాజ్ అహ్మద్

ప్రజాశక్తి-గుంటూరు



సమావేశంలో మాట్లాడుతున్న ఇంతియాజ్ అహ్మద్

జిల్లాలో జగనన్నకు చెబుదాం అర్జీలను గుణాత్మకంగా, అర్జీదారులు సంతప్తి చెందేలా నిర్దేశిత సమయంలో సక్రమంగా పరిష్కరించాలని జిల్లా ప్రత్యేక అధికారి, అడిషనల్ సీసీఎల్ఏ, రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ సెక్రటరీ ఇంతియాజ్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో ఇంతియాజ్ అహ్మద్, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మతో కలిసి జగనన్నకు చెబుదాం (జెకేసీ) అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ జెకేసీలో పోలీస్, రెవెన్యూ, పంచాయితీ, మున్సిపల్ శాఖకు సంబంధించి అర్జీలు ఎక్కువుగా వస్తున్నందున, సంబంధిత శాఖలు ఫిర్యాదులు అందుతున్న అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి వాటికి మెరుగైన పరిష్కారం అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ కారణాలతో పరిష్కారానికి వీలుకాని అర్జీలకు అర్జీదారులు సంతప్తి చెందేలా అవగాహన కల్పిస్తూ సున్నితంగా ఎండార్స్‌మెంట్ ఇవ్వాలన్నారు. జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం అర్జీలు సక్రమంగా పరిష్కరించేలా జిల్లా స్థాయి అధికారులు, క్షేత్రస్థాయి అధికారులతో నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అర్జీలను 24 గంటల్లో సంబంధిత శాఖల అధికారులు పరిశీలించాలని, వీలైనంత వరకు నిర్ధేశించిన సమయాని కంటే ముందుగా అర్జీలను మెరుగ్గా పరిష్కరించాలన్నారు. జిల్లాలో పరిష్కరించిన అర్జీలపై సంతప్తి స్థాయి గతంలో 35శాతం మాత్రమే ఉందని, ప్రస్తుతం సంతప్తి స్థాయి 68 శాతానికి పెరిగిందని, దీనిని మరింతగా పెంచేందుకు జిల్లా స్థాయి అధికారులు కషి చేయాలన్నారు. రీ ఓపెన్ అయిన అర్జీలకు సంబంధించిన సమస్యలను జిల్లా స్థాయి అధికారులే స్వయంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో జగనన్నకు చెబుదాం అర్జీలకు మెరుగైన పరిష్కారం అందించేందుకు జిల్లా అధికారులు కషి చేయాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖరరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ట్రావెల్స్ పెట్టాలని కార్లు చోరీ

- పోలీసులకు పట్టుబడ్డ నిందితుడు
- వివరాలు వెల్లడించిన పల్నాడు ఎస్‌పి వై.రవిశంకర్ రెడ్డి



ప్రజాశక్తి - నరసరావుపేట

తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లా మండల కేంద్రం బొల్లారంకు చెందిన డ్రైవర్ షేక్ మస్తాన్ వలి కొత్త తరహా మోసానికి తెరలేపాడు. ఇటీవల నరసరావుపేటలో కారు దొంగిలించిన కేసులో ఎట్టకేలకు శనివారం నరసరావుపేట పోలీసులు అదుపులోకి తీసుకుని కారును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ వై.రవి శంకర్ రెడ్డి ఏర్పాటు చేసిన చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ కేసు మరియు నిండుతుడి వివరాలు వెల్లడించారు. మస్తాన్ వలి కార్ ట్రావెల్స్ పెట్టాలని కార్లు కొనేందుకు డబ్బులు లేకపోవడంతో ట్రావెల్స్ కార్లనే కొట్టేయాలని లక్ష్యంగా పెట్టుకొన్నారన్నారు. తన వద్ద గతంలో సిమెంట్ పని చేసిన వ్యక్తి ఫోన్ నుండి ఈ నెల 20న విజయవాడకు చెందిన కార్ ట్రావెల్స్ కు ఫోన్ చేసి తన పేరు వి.ఎస్. రావు అని వ్యాపార పనుల నిమిత్తం తనకు 5 రోజుల పాటు కార్ కావాలని ఇన్నోవా క్రిస్ట కారును రోజుకు రూ 8 వేలకు బేరం కుదుర్చుకుని గన్నవరం విమానాశ్రయానికి రావాలని చెప్పి అక్కడి నుండి నరసరావుపేట వచ్చిన తర్వాత కార్ డ్రైవర్ కు బిర్యానీ తెమ్మని రెసారెంట్ లోపలకు పంపించి అనంతరం కారుతో మస్తాన్ వలి ఉడాయించారు. కంగుతిన్న డ్రైవర్ అదేరోజు 1వ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కారు నెం.ఎపి 16 టివిబి 0001 కాగా ఎపి 35 ఎ.ఎఫ్ 4465 గా నెం. మార్చి తిరుగుతున్నట్లు పల్నాడు జిల్లా ఐటీ కోర్ విభాగం ద్వారా,హైదరాబాద్ పోలీస్ అధికారుల సహాయంతో సి.ఎ.టి యాప్ ద్వారా మస్తాన్ వలి సమాచారం సేకరించారు. డిఎస్పీ కెవి మహేష్ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన పోలీసులు బందాలుగా ఏర్పడి కారు తిరుగుతున్న ప్రాంతాలపై నిఘా ఏర్పాటు చేశారు.

తమ దర్యాప్తులో భాగంగా శనివారం ఉదయం వినుకొండ రోడ్డులో కారుతో ఉన్న మస్తాన్ వలిని 1వ పట్టణ సి.ఐ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. కారు దొంగను పట్టుకోవడంలో ప్రతిభ చాటిన నరసరావుపేట 1 వ పట్టణ సి.ఐ ఎ.అశోక్ కుమార్,2వ పట్టణ సిఐ పి. వీరేంద్రబాబు, ఎస్ఐ ఎన్.వెంకటేశ్వరరావు, సిబ్బంది వి.శంకరయ్య, సిహెచ్. వీరాంజ నేయులు, కె.తిరుమలరావు, హెూంగార్డ్ సైదా, ఐటీ కోర్ విభాగం హెడ్ కాని స్టేబుల్ శ్రీను లకు ఎస్పీ నగదు బహుమతులు అందజేసి సత్కరించారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఫిరంగిపురం

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు..మేడికొండూరు మండలం డోకిపర్రు గ్రామానికి చెందిన మొక్కల కోటేశ్వరరావు (25) తన స్నేహితుని బైక్ పై ఈ నెల 25వ తేదీన రాత్రి 11.00 గంటలకు డోకిపర్రు నుండి తన బంధువుల ఇంటికి రేపూడి కాలనీ వచ్చి తిరిగి వెళుతుండగా వేములూరు పాడు పాత స్పిన్నింగ్ మిల్లు వద్దకు వచ్చేసరికి వెనుక నుండి టిప్పర్ వాహనం అతివేగంగా ఢీ కొట్టింది. రోడ్డుపై పడిపోయిన కోటేశ్వర రావును. చికిత్స నిమిత్తం గుంటూరు గవర్నమెంట్ ఆసుపత్రిలో చేర్చారు. చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున చనిపోయినట్లు వైద్యులు. మృతుడి అన్న ఫిర్యాదు మేరకు ఫిరంగిపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలి

ప్రజాశక్తి-నరసరావుపేట

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కు పోలీసులు చేస్తున్న కషికి పట్టణ ప్రజలు వాహన దారులు సహకరించాలని డిఎస్పీ కెవి మహేష్ సూచించారు. శనివారం లాల్ బహదూర్ కూరగాయల మార్కెట్ ప్రాంతంలో పర్యటించారు. తోపుడు బండ్లపై చిరు వ్యాపారులకు ఇతర దుకాణ, యజమానులకు కూరగాయల షాపుల యజమానులకు ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా పాటించవలసిన నిబంధనలపై సూచనలు చేశారు. మైనర్లకు ద్విచక్ర వాహనాలు డ్రైవింగ్ చేసినట్లయితే పిల్లల తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.అతిగా శబ్దం వచ్చే వాహనాలను మరియు అతివేగంగా వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సి.ఐ లు, ఎస్.ఐ లు,సిబ్బంది పాల్గొన్నారు.



లాల్ బహదూర్ కూరగాయల మార్కెట్ వద్ద సిబ్బంది తో కలిసి పర్యటిస్తున్న డిఎస్పీ కెవి మహేష్

రోడ్డు ప్రమాదంలో విద్యార్థికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-మాచర్ల



మాచర్ల పట్టణానికి సమీపంలోని ఎం.ఎస్.ఆర్ టౌన్ షిప్ వద్ద శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. మండల పరిధిలోని హసనాబాద్ తండాకు చెందిన కేతవాత్ సిద్దునాయక్‌కు ఆర్.టి.సి బస్ ఢీకోని తీవ్రగాయాలు అయినాయి. సిద్దునాయక్ మాచర్ల నుండి హైదరాబాద్ వెళ్ళే ఆర్‌టిసి బస్‌లో నల్గొండ జిల్లాలోని తుమ్మచెట్టుతండాకు ప్రయాణం చేసేందుకు ఎక్కాడు. సదరు బస్ కొత్తపల్లి జంక్షన్ దాటిన తరువాత బస్ ఆపి సిద్దు వాటర్‌బాటిల్ కొనుగోలు చేసేందుకు దిగాడు. సదరు బస్ ముందుర నుండి వాటర్ బాటిల్ కోనేందుకు రోడ్డు దాటుతుండగా మాచర్ల వైపు నుండి హైదరాబాద్ వెళుతున్న మరో ఆర్‌టిసి బస్ ఢీకోనడంతో సిద్దు ఎగిరి అల్లంత దూరంగా పడ్డాడు. తలకు బలమైన గాయం అయినది. 108 ద్వారా మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించి, అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం నర్సరావుపేటకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



గుర్తు తెలియని మహిళ మృతదేహం

ప్రజాశక్తి-తాడికొండ

తాడికొండ మే 27 మండల పరిధిలోని లాం గ్రామ శివారు లామ్ వంతెన వద్ద శనివారం గుర్తు తెలియని మహిళ మతదేహన్ని స్థానికులు గుర్తించారు. ఎస్ ఐ నాగార్జున వివరాల ప్రకారం గుర్తుపట్టలేని స్థితిలో మహిళా మతదేహం లభ్యమైనదని స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకొని మతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం జిజిహెచ్ కి తరలించినట్టు ఎస్సై తెలిపారు.మతురాలు 45 నుండి 50 సంవత్సరాలు ఉంటాయని ఆయన తెలిపారు. అనుమానస్పద మతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు



మందడంలో ప్లాట్ల పంపిణీ

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని గ్రామం మందడంలో శనివారం పేదలకు సెంటు స్థలంకు సంబందించిన ప్లాట్ల పంపిణీ జరిగింది.జడ్పీ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా,ఎంపి నందిగం సురేష్,ఆర్డీవో ప్రభాకర రెడ్డి లబ్దిదారులకు ప్లాట్లకు సంబందించిన డి - పట్టాలను అందజేశారు.ఈ సందర్భంగా హెనీ క్రిస్టినా,సురేష్ మాట్లాడుతూ,స్థలాలు కేటాయించిన చోట లబ్దిదారులకు పట్టాలు అందజేయాలని సిఎం జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మందడం ,ఉద్దండరాయుని పాలెం లేఔట్ లో 342 మంది లబ్ధిదారులకు ప్లాట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం వెంకటశివ రామిరెడ్డి,తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్, పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి,తహశీల్దార్ ఫణీంద్ర బాబు,వైసిపి మండల అధ్యక్షులు మాదల మహేంద్ర,శంగారపాటి సందీప్, కొప్పుల శేషగిరిరావు,సిహెచ్ సురేష్ పాల్గొన్నారు.

ఎస్‌పిని కలిసిన విజిలెన్సు ఎస్‌పి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లా విజిలెన్సు ఎస్‌పి కె.ఈశ్వరరావు శనివారం జిల్లా ఎస్‌పి ఆరీఫ్ హఫీజ్‌ను కలిశారు. పలు అంశాలపై చర్చించారు. ఇటీవల విజిలెన్సు ఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆయన తొలి సారిగా ఎస్‌పిని మర్యాదపూర్వకంగా కలిసినట్టు అధికార వర్గాలు తెలిపాయి.

అదనపు ఎస్‌పి గా శ్రీనివాసరావు

జిల్లా శాంతిభద్రతల విభాగం అదనపు ఎస్‌పిగా కె.శ్రీనివాసరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. అదనపు ఎస్‌పిగా బదిలీ అయిన అనిల్ కుమార్ నుంచి ఆయన బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఎస్‌పి ఆరీఫ్ హఫీజ్‌ను కలిశారు.



లబ్ధిదారులకు పట్టాలు అందజేత

ప్రజాశక్తి- మంగళగిరి రూరల్

రాజధానిలో పేదవాడి గూడు ఉండకూడదని, సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని చంద్రబాబు నాయుడు కుట్రలకు పాల్పడ్డాడని శనివారం మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే ధ్వజమెత్తారు. రాజధాని ప్రాంతంలో కష్ణాయపాలెం లేఔట్ నందు పెనుమాక 1, 2 సచివాలయాల పరిధిలో 261 మంది లబ్ధిదారులకు అదేవిధంగా కృష్ణాయపాలెం లో ఉన్న 26 మంది లబ్ధిదారులకు జాయింట్ కలెక్టర్ బి. రాజకుమారి పర్యవేక్షణలో పట్టాలను అందజేశారు. నవులూరు ఆర్-5 జోన్ లే అవుట్ పేదలకు తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఆద్వర్యం లో పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆకాంక్ష మేరకు పేద ప్రజల కల సహకారం చేసే దిశగా న్యాయస్థానాలు కూడా అండగా నిలబడ్డాయి అన్నారు. రాజధాని ప్రాంతంలో పేద ప్రజలకు సొంత ఇంటి కల నెరవేరబోతున్న సమయంలో నారా చంద్రబాబు నాయుడు కుట్రలు కుతంత్రాలకు పాల్పడుతున్నాడని మండిపడ్డారు. జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 20 రోజుల్లో ఇళ్ల పట్టాలు పంపిణీ పూర్తి చేసి, దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి జన్మదినం పురస్కరించుకొని శంకుస్థాపనలు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో తహశీల్దార్ జీవీ రామ్ ప్రసాద్ పాల్గొన్నారు.



కనీస వసతులు కరువు

29న కలెక్టరేట్ వద్ద ధర్నా జయప్రదం చేయండి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

29వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు పల్నాడు జిల్లా నరసరావుపేట కలెక్టర్ ఆఫీస్ వద్ద గ్రామీణ ఉపాధి వ్యకాస సమస్యలు పరిష్కరించాలని, కోరుతూ ధర్నా కార్యక్రమం జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి తెలగపల్లి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం మండల కేంద్రం జానపాడులో ఉపాధిపనులను పరిశీలించారు. పని ప్రదేశంలో కనీసం మంచినీళ్ళు, మజ్జిగ ఇవ్వడం లేదని ఎండ తీవ్రంగా ఉన్నప్పటికీ కనీసం నీడ సౌకర్యం కూడా కల్పించట్లేదని తమ దృష్టికి వచ్చిందన్నారు. పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, టెక్నికల్ కారణాలవల్ల ఆగిపోయిన జాబ్ కార్డులను వెంటనే పునర్ధరించాలని పనిముట్లు రిపేర్లకు డబ్బులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిమాండ్ సాధనకు కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని, ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు గాయత్రి, సుధా, నాగమణి, జొన్నలగడ్డ లక్ష్మయ్య నాగరాజు ,రామారావు, షేక్ అబ్బుల్లా, అల్లావి నీలమ్మ, హుస్సేనమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

మండుటెండల్లో ఉపాధి కూలీలు

- నిలువ నీడ కూడా కరువే - మంచినీళ్ళు కూడ అందివ్వని అధికారులు
- నాలుగు సంవత్సరాల క్రితం ఇచ్చిన పనిముట్లు -వాటితోనే కూలీల పాట్లు
- సగం కూలి డబ్బులు రవాణా ఖర్చులకే అయిపోతున్నాయి...
- 29న పల్నాడు జిల్లా కలెక్టరేట్ వద్ద ఉపాధి సమస్యలు పరిష్కరించాలని వ్యకాస ధర్నా

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

నిలువ నీడ లేదు .. తాగేందుకు చుక్క నీరు కూడ లేదు. ఎర్రటిఎండలో పనిచేసి అలసిపోయి నీడ తీరేందుకు కనీసం టెంట్ కూడ లేదు. పనిలో ఉండగా వడ దెబ్బ తగిలిన, ఆరోగ్యం పరిస్థితి బాగోక పోయిన, పని చేస్తుండగా దెబ్బలు తగిలి నా పట్టించుకునే నాధుడే లేడు. నాలుగు సంవత్సరాల క్రితం ఇచ్చిన పనిముట్లు ... వాటితోనే పనులు పూర్తి చేసుకోవాలి.పని ఎంత దూరమైన సొంత ఖర్చులతోనే వెళ్ళాలి. మా గోడు పట్టించుకునే నాధుడే లేడని వాపోతున్న మండలంలోని జానపాడు పని ప్రదేశంలో ఉపాధి హామీ కూలీలు.

గ్రామీణ ప్రజల కోసం ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఉపాధి కూలీలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించక పోవటంతో కూలీలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలంలో పలు గ్రామాల్లో ఉపాధి కూలీలు తమ సమస్యలను తెలుపుతున్నారు. అసలే వేసవి తాపం, ఆపై భానుడి భగ భగలతో కూలీలు విలవిలాడిపోతున్నారు. నిలవ నీడ కూడ లేక పోవడంతో కూలీలు ఎండ వేడిమి భరించలేక పోతున్నారు. పది సంవత్సరాల క్రితం ఇచ్చిన టెంట్లు ప్రస్తుతం చినిగిపోయి ఉపయోగం లేకుండా పోయాయని కూలీలు చెబుతున్నారు. పని ప్రదేశంలో ఉన్న చెట్లు, పుట్ల క్రింద సేద తీరుతూ పనులు చేస్తున్నారు. తాగేందుకు కనీసం మంచినీటి సదుపాయం కూడ లేకపోవడంతో కూలీలు దాహార్తితో ఇబ్బందులు పడుతున్నారు. గతంలో మంచి నీరు, మజ్జిగ వంటి సదుపాయాలు ఉండేవని, ఎండ వేడికి తట్టుకునేవాళ్ళం. నేడు మజ్జిగ కాదు కదా మంచినీళ్ళు కూడ ఇవ్వడం లేదని వాపోతున్నారు. ఇంటి నుండి తెచ్చుకున్న నీరు, లేకపోతే ఆ ప్రాంతంలో దొరికే నీటి చెలమలే దిక్కు. గ్రామానికి పని ప్రాంతం దూరంగా ఉండటంతో మంచినీరు తెచ్చుకోవడానికి ఇబ్బంది పడాల్సిన పరిస్థితి. పని ప్రదేశంలో ఏదైన ఆనారోగ్య సమస్యలు వచ్చిన లేక ఎండ వేడికి వడదెబ్బ తగిలిన ఎటువంటి వైద్య సదుపాయాలు కూడ అందుబాటులో లేకపోవడంతో కూలీలు ఇబ్బందుల పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో వైద్య అవసరాలు కోసం మెడికల్ కిట్లు అందించేవాళ్ళు నేడు అ పరిస్థితి లేదు.ఎటువంటి వైద్య అవసరమయిన తిరిగి గ్రామంలోకి వెళ్ళాల్సిందే.

నేడు రూ.240 నుండి 250రూ వరకు కూలి ఇస్తున్నారు. గ్రామంలో నుండి పని చేసే ప్రదేశంకు వెళ్ళాలంటే ప్రభుత్వం ఎటువంటి రవాణా సదుపాయాలు కల్పించడం లేదు. దీంతో సోంతంగా రవాణా ఏర్పాటు



చేసుకోవాల్సిందే. వచ్చే కూలి డబ్బుల్లో రూ.40 నుండి 60 వరకు రవాణాకు ఖర్చు అవుతుందని కూలీలు తెలిపారు. కూలి డబ్బులు కూడా 15 రోజుల తరువాత ఇస్తుండటంతో 15 రోజులకు మందుగానే మేమే రవాణా ఖర్చులు భరించాల్సి వస్తుంది. నాలుగు సవంత్సరాల క్రితం ఇచ్చిన పనిముట్ల కావడంతో సరిగా పనులు చేయలేకపోతున్నామని కొత్త పనిముట్లు అందజేస్తే పనులు చేసుకోవటానికి సులభంగా ఉంటుదని తెలిపారు. గ్రామాల్లో చాలా మందికి జాబ్ కార్డులు ఉన్నప్పటికి పనులు లేకపోవడంతో ఇంటి వద్దనే ఉండిపోతున్నారు. కుటుంబానికి 100 రోజులు పని దినాలు కల్పిస్తున్న ప్రభుత్వం కుటుంబంలో ముగ్గరు లేదా నలుగురు వ్యక్తులు ఉండటం వల్ల పని దినాలు సరిపోవడం లేదని 200రోజుల పనిదినాలు కల్పించాలని కూలీలు తెలుపుతున్నారు. అధికారులు తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎండ వేడికి తట్టుకోలేక పోతున్నాం



సాతులూరి జక్రయ్య, జానపాడు

గత కొద్ది రోజులుగా ఎండ వేడి వడగాలుల వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నాం.గతంలో టెంట్‌లు ఏర్పాటు చేస్తే అక్కడ సేద తీరేవాళ్ళ ప్రస్తుతం అధికారులు ఎటువంటి సదుపాయాలు అందించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం.చెట్ల క్రింద పుట్ల క్రింద సేద తీరుతున్నాం.

పనిప్రదేశంలో మెడికల్ కిట్ కూడా లేదు



తాళ్ళపోగు ఏసమ్మ, జానపాడు

పనిచేసే ప్రదేశంలో ఎటువంటి వైద్య సదుపాయాలు అందుబాటులో లేవు.ఎండ వల్ల వడదెబ్బ తగిలిన గ్రామంలోకి వెళ్ళి వైద్య సహాయం తీసుకోవాలి.ఎటువంటి మందులు ఇవ్వడం లేదు.ఓఆర్ఎస్ కూడ అందుబాటులో లేదు.పని చేసే వారిలో కొంతమంది షుగర్ వ్యాధిగ్రస్తులు కూడ ఉంటున్నారు.వారికి చాలా ఇబ్బంది కలుగుతుంది.

ఇంటి వద్ద నుండి మంచినీళ్లు తెచ్చుకుంటున్నాం



షేక్ బడే మస్తాన్, జానపాడు

పని చేసే ప్రదేశంలో కనీసం అధికారులు మంచీ నీరు కూడ ఏర్పాటు చేయడం లేదు.గతంలో మజ్జిగ,మంచినీరు ఇచ్చేవారు ప్రస్తుతం మంచినీరు కూడ ఇవ్వడం లేదు.ఎండ వేడి ఎక్కువగా ఉండటంతో ఇంటి నుండి తెచ్చుకున్న నీరు వెంటనే అయిపోతున్నాయి.మళ్ళీ తెచ్చుకోవాలంటే చాలా దూరం వెళ్ళాల్సివస్తుంది.

సగం కూలి రవాణా ఖర్చులకు అయిపోతున్నాయి



తాళ్ళపోగు రత్నం, జానపాడు

గ్రామం నుండి పనిచేసే ప్రదేశంకు వెళ్ళాలంటే ఆటోలకు ఒక్కో మనిషికి రావడానికి పోవడానికి కనీసం 50 నుండి 70 రూపాయల వరకు ఖర్చు అవుతుంది.మంచినీటికని ఇతర సౌకర్యాల కోసమని కూలి డబ్బుల్లో సగానికిపైగా ఖర్చు అయిపోతున్నాయి.

ప్రభుత్వలెక్క రూ.272.. ఖాతాల్లో పడేది రూ.150లోపు

చందవరంలో ఉపాధి కూలీల ఆవేదన

ప్రజాశక్తి-నాదెండ్ల

వామపక్ష పార్టీలు పోరాడి తెచ్చుకున్న ఉపాధి హామీ పనులను కేంద్ర ప్రభుత్వం నీరు కార్చే ప్రయత్నం చేస్తుంది. నేడు కొత్త కొత్త జీవోలతో ఒక పూట పని దినాన్ని రెండుపూటలుగా మార్చేందుకు ప్రయత్నిస్తుంది. మండలంలోని చందవరం గ్రామంలో సుమారు 675 ఉపాధి హామీ పనులకు జాబు కార్డులు ఉన్నాయి. వీటిల్లో సుమారు 400 మంది ఉపాధి హామీ పనులను వినియోగించుకున్నట్లు ఫీల్డ్ అసిస్టెంట్ తెలిపారు. వీరికి రోజువారీగా సగటున రూ.250 పని కూలి ఇస్తున్నట్లు తెలిపారు. అయితే కొంతమంది జాబు కార్డులు ఉన్నప్పటికీ ఈ కార్డుల ద్వారా ఇతర వ్యక్తులు పనిచేస్తున్నట్లు స్థానిక సమాచారం. ప్రస్తుతం ఎండాకాలం అయినప్పటికీ మంచి నీరు, మెడికల్ కిట్లు, మజ్జిగ, టెంట్లు ఏమీ లేవని కూలీలు తెలిపారు. ఆయా గ్రామాల పరిధిలో మిర్చి పంట పొలాలు ఉండటం వలన మిర్చి కూలి రేట్లు రూ.450 నుండిరూ.500 వరకు వస్తున్నందువలన కూలీలు ఆ పనికి ఆసక్తి చూపుతున్నారని చెప్పారు. అదే ఉపాధి హామీ పనికి వెళ్తే వంద రూపాయలు కంటే ఎక్కువ మా ఖాతాల్లో పడటం లేదని కూలీలు తెలిపారు. ప్రభుత్వం రూ.272 ఇస్తుందని, మాకు మాత్రం రూ.100 నుండి రూ.150 రూపాయల కంటే ఎక్కువ మా ఖాతాల్లో పడటం లేదని కూలీలు తెలిపారు. కొందరైతే ఎకరాల పొలం ఉన్న రైతులు కూడా ఈ ఉపాధి హామీ పనులకు వస్తు న్నారని వచ్చి ఒక అర్ధగంట పాటు ఉన్నప్పటికీ వారికి మచ్చర వేసి వారి ఖాతాల్లో జమవుతున్నాయని తెలిపారు. గ్రామంలో మరి మరికొందరు కార్డులు తీసుకొని పనికి వెళ్లకుండానే వారి ఖాతాల్లో నగదు జమవుతున్నాయని గ్రామంలో కొంతమంది విమర్శిస్తున్నారు.





ఉపాధి హామీ కూలీలకు తాగునీరు కరువు

ప్రజాశక్తి-దుగ్గిరాల : ఉపాధి పనులు జరిగే చోట కనీసం తాగునీరు సౌకర్యం కూడా ఏర్పాటు చేయడం లేదని ఉపాధి హామీ కూలీలు వాపోతున్నారు. మండలంలోని మంచికలపూడి గ్రామ పరిధిలో శనివారం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఉపాధి హామీ పనులు పరిశీలనకు వెళ్లిన సందర్భంగా వారు తమ సమస్యలను తెలిపారు. వేతన బకాయిలు సకాలంలో చెల్లించటం లేదని రెండు మూడు వారాల బకాయిలు చెల్లించవలసి ఉన్నదన్నారు. మండల వ్యాప్తంగా రూ.17 లక్షల రూపాయలు బకాయిలు చెల్లించవలసి ఉందని గతంలో పే స్లిప్పులు ఇచ్చేవారని ఎంత కూలి పడిందో తెలిసేదని ప్రస్తుతం తెలియడం లేదన్నారు. మొబైల్ యాప్ వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామని పని అయిన తర్వాత కూడా గంటల తరబడి వేచి ఉండవలసింది వస్తుందని వాపోయారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు , వై బ్రహ్మేశ్వరరావు, ఎ పాములు, జోగి లక్ష్మి, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

నివాస ప్రాంతాల్లోనే పట్టాలివ్వండి

తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని నాలుగో వార్డులోని ఎస్టీ కాలనీ గిరిజనులు, గ్రంధాలయ పేటలోని నిరుపేదలమైన తాము ఎన్నో సంవత్సరాలగా నివాసం ఉంటున్నామని, ఆ ఇళ్లకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చంగయ్యా మాట్లాడుతూ నాలుగో వార్డ్ ఎస్సీ కాలనీ, దండాలయ్య పేటలో నివాసము ఉంటున్న ప్రజలకు నివాస ప్రాంతంలో ఉన్న ఇంటికి ఇంటి పట్టా ఇవ్వాలని డిమాండ్ చేశారు. 70 సంవత్సరాలకు పైగా ఇల్లు వేసుకొని నివాసం ఉంటున్నారని, వారు రాజధాని ప్రాంతం నుంచి సెంటు స్థలంలో గృహం ఏర్పాటు చేసుకోవాలంటే లక్షలాది రూపాయలు అవుతాయని అందువలన ఈ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు ఇక్కడే ఉండాలని అనుకుంటున్నారన్నారు. ప్రభుత్వ అధికారులు ఎన్నో ఏళ్లుగా ఉంటున్న వారికి ఇంటి పట్టా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు ఎం బాలాజీ, జే బ్రాహ్మణి, జై భవాని, టిడిపి నాయకులు మాధవరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు.



తహశీల్దార్‌కార్యాలయం వద్ద ధర్నా

హజ్ క్యాంపులో పకడ్బందీ ఏర్పాట్లు

- నంబూరు మదరసాలో 1800 మందికి వసతి

- మైనార్టీ సంక్షేమ శాఖ సెక్రెటరీ ఇంతియాజ్ అహ్మద్

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తొలిసారిగా గన్నవరం ఎయిర్‌పోర్టు, ఎంబార్కేషన్ పాయింట్ నుండి నేరుగా హజ్‌యాత్రకు వెళ్ళే యాత్రికులకు నంబూరు వద్ద గల మదరసాలో ఏర్పాటు చేసిన హజ్ క్యాంప్‌లో పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ సెక్రటరీ ఇంతియాజ్ అహ్మద్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో ఇంతియాజ్ అహ్మద్, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మతో కలసి నంబూరు మదరసాలో ఏర్పాటు చేసిన హజ్ క్యాంపులో ఏర్పాట్లపై హజ్ కమిటీ సభ్యులు, జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. హజ్ యాత్ర జూన్ 7 నుంచి 19వ తేదీ వరకూ జరుగుతుందని, వివిధ ప్రాంతాల నుంచి దాదాపు 2వేల మంది హజ్‌యాత్రకు వెళుతున్నారన్నారు. కాగా గన్నవరం ఎయిర్‌పోర్టులోని ఎంబార్కేషన్ పాయింట్ నుంచి 1800 మంది వెళుతున్నారని వివరించారు. వీరంతా నంబూరు వద్ద మదరసాలోని హజ్ క్యాంపునకు 24 గంటల ముందే చేరుకుంటారని, వీరికి వసతి ఏర్పాటుతోపాటు, లగేజి స్కానింగ్, వైద్యపరీక్షలు నిర్వహించటం జరుగుతుందన్నారు. హజ్ క్యాంప్‌నకు ప్రతిరోజూ 150 నుంచి 200 వరకు ప్రయాణికులు వస్తుంటారని, క్యాంప్‌లో రక్షణ చర్యలు, మెడికల్ క్యాంప్, శానిటేషన్ సక్రమంగా ఉండేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. యాత్రికులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా యాత్రికుల యాత్ర సవ్యంగా సాగేలా అన్ని చర్యలు పకడ్బందీగా తీసుకోవాలన్నారు. కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ హజ్ క్యాంప్‌లో రెవిన్యూ, పోలీస్, పంచాయితీ, ఆర్ అండ్ బీ, విద్యుత్ అధికారులు మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. జూన్ 5 నాటి నుంచి జూన్ 19 వరకు హజ్ క్యాంప్‌లో అన్ని సౌకర్యాలు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. పోలీసు అవుట్‌పోస్టు, విద్యుత్ సరఫరా, మెడికల్ క్యాంపు, శానిటేషన్, తదితర అంశాలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఏపీ హజ్ కమిటీ సీఈవో నవాబ్ ఖాదర్ సాబ్, డిఆర్ఓ కె.చంద్రశేఖరరావు, మైనార్టీ వెల్ఫేర్ కమిషనరేట్ డీడీ మస్తాన్ వలీ, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి మహమ్మద్ ఘనీ, డీపీవో కేశవరెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఇంతియాజ్ అహ్మద్

సాంకేతికతతో వ్యవసాయరంగంలో కొత్తపుంతలు

- ప్రయోగాత్మకంగా అడుగులు వేస్తున్న 'శ్రేష్ట ఫార్మర్ ప్రొడ్యూసర్స్ కంపెనీ'
- కంపెనీని దత్తత తీసుకున్న ఆచార్య ఎన్‌జి రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ
- అగ్రికల్చరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్, పిఎంఎంఎఫ్‌పిఈ సబ్సిడీలతో ముందడుగు
- కొల్లిపర మండలంలో ఉద్యానపంటల్లో ప్రయోగం

ప్రజాశక్తి-తెనాలి:

సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతోంది. నానాటికి పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాల్లో ఇప్పటికే తనదైన ముద్ర వేసుకుంటోంది. ఈ నేపధ్యంలో వ్యవసాయ రంగంలో సాంకేతికకు స్థానంలేదా..కేవలం వివిధ రకాల యంత్రాలకే పరిమితమా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రతి ఏటా సంభవించే ప్రకృతి వైపరీత్యాలకు తోడు తెగుళ్ళు, వర్షాభావ పరిస్థితులు వెరసి రైతులను నష్టాలఊబిలోకి నెడుతున్న తరుణంలో దానిని నివారించటం సాంకేతికతతోనే సాధ్యమని 20 ఏళ్లుగా టెక్నాలజీ ఇండస్ట్రీలో ఉన్న నెర్ల నరేంద్రరెడ్డి చెబుతున్నారు. శ్రేష్ట ఫార్మ్ ప్రొడ్యూసర్స్ కంపెనీ సిఈవోగా కార్యాచరణకు శ్రీకారం చుట్టిన విధానం ఆయన మాటల్లోనే....

సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగంపై ఓ ప్రత్యేక సర్వే నిర్వహించాం. ఆ సర్వేలో ఎన్నో కఠోరమైన వాస్తవాలు బహిర్గతమయ్యాయి. ప్రతి పది మంది రైతుల నుంచి వ్యవసాయంపై వారి అభిప్రాయం, భవిష్యత్‌లో వారి కుటుంబం నుంచి వ్యవసాయ రంగంపై ఆధారపడేవారెవరన్న ప్రశ్నలకు ఎదురైన సమాధానాలు విస్తుగొలిపాయి. ప్రతి పది మందిలో ఇరువురు మినహా వ్యవసాయంపై మక్కువ చూపేవారే లేదు. ఇది వినటానికి ఆశ్చర్యమనిపించినా కఠోరమైన వాస్తవం. మరి పది మంది చేసే వ్యవసాయం భవిష్యత్‌లో ఇరువురితో ఎలా సాధ్యం? ఇక్కడే నామదిలో కొత్త ఆలోచన పురుడు పోసుకుంది. దీంతో వ్యవసాయం లాభసాటిగా మారాలంటే టెక్నాలజీ ఏమేరకు ఉపయోగపడుతుందన్న దానిపై అన్వేషణ ప్రారంభించాం. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన విధానం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ గురించి అధ్యయనం చేశాం. దీనికి ఆర్గానిక్ రైతుగా పేరొందిన ఉయ్యూరు సాంబిరెడ్డి సహకారం తోడైంది. ఆయన సేంద్రీయ వ్యవసాయం నిమిత్తం నిత్యం ఆచార్య ఎన్‌జి రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ, లాంఫాం శాస్త్రవేత్తల సలహాలు తీసుకుంటుంటారు. ఆయన చొరవతో యూనివర్సిటీ బృంద సహకారం కూడా తోడు కావటంతో, ఒక నిర్ధిష్టమైన అంచనాకు వచ్చాం. కొల్లిపర మండల కేంద్రంగా కొల్లిపర రైతులతో కలిసి 'శ్రేష్ట ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ' ఏర్పాటు చేశాం. ఈ ప్రాంతంలో పండే పసుపు, అరటి, వరి, జొన్న, మొక్కజొన్న సాగు చేసే రైతులే మా కంపెనీలో సభ్యులను చేశాం. ఆయా దిగుబడులను నిల్వ ఉంచేందుకు, ప్రాసెసింగ్ చేసేందుకు కలెక్షన్ సెంటర్, కోల్డ్ రూమ్ సిద్దంకాగా, ప్రాసెసింగ్ యూనిట్ అందుబాటులోకి తెచ్చాం. ప్రాసెసింగ్ యూనిట్‌లో ప్రస్తుతానికి స్పైసెస్, పల్సెస్‌ను ప్రాసెస్ చేస్తున్నాం. స్పైసెస్‌లో పసుపు, కారం, పల్సెస్‌లో మినపగుళ్ళు, కందిపప్పు. కనీసం ఏడాది కాలంలో 30 ఉత్పత్తులను మా కంపెనీ ద్వారా మార్కెట్‌లోకి అందుబాటులోకి తేవాల న్నదే లక్ష్యం.

ప్రభుత్వ సబ్సిడీలు సద్వినియోగం : మా వినూత్నమైన ఆలోచనకు ప్రభుత్వం కూడా తమవంతు సహకరించింది. ఏపి అగ్రికల్చరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ పథకం ద్వారా ఉద్యానవన శాఖ నుంచి కలెక్షన్ సెంటర్, కోల్డ్ రూమ్ ఏర్పాటుకు 75శాతం సబ్సిడీ పొందాం. అలాగే కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ప్రధానమంత్రి మైక్రో ఫుడ్ ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రెన్యూర్(పిఎంఎం ఎఫ్‌పిఈ) స్కీమ్ ద్వారా ప్రాసెంసింగ్ యూనిట్ ఏర్పాటుకు సబ్సిడీ పొందాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీలతో కలెక్షన్ సెంటర్ నిర్మాణం, కోల్డ్‌రూమ్ సిద్ధం చేశాం. ప్రాసెసింగ్ యూనిట్ కూడా దాదాపుగా అందుబాటులోకి వచ్చేసింది.

రైతులకు ఒనగూడే ప్రయోజనాలు : శ్రేష్ట ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీలో సభ్యులుగా ఉన్న రైతులు వారు పండించిన పంటలను కంపెనీలో అందుబాటులో ఉన్న కోల్డ్ రూమ్ ద్వారా నిల్వ ఉంచుకోవచ్చు. ఈ కంపెనీ ద్వారా వ్యాపారులు పంటలను కొనుగోలు చేస్తారు. దీంతో రైతులకు మంచి ధరలభిస్తుంది.

మూడు అంచెల విధానం..: శ్రేష్ట ఫార్మ్‌లో మూడు విభాగాలుంటాయి. ప్రధానంగా ఇన్‌పుట్ డివిజన్..వాస్తవానికి రైతులు ఏ పంట పండించినా ఇన్‌పుట్ వ్యయం ఎక్కువ. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు ఈ డివిజన్‌లో ఉంటాయి. దీని వ్యయం సాధ్యమైనంతగా తగ్గించటం ఇన్‌పుట్ డివిజన్ పాత్ర. శ్రేష్ట ఫార్మ్ డైరెక్టర్‌గా ఉన్న గోపాల్‌రెడ్డి బాధ్యత వహిస్తున్నారు.

కలెక్షన్ అండ్ ప్రాసెసింగ్ సెంటర్..: శ్రేష్ట ఫార్మ్ సభ్యులుగా ఉన్న రైతులు పండించిన పంటలను సేకరించటం ఇక్కడ ప్రధాన భూమిక. సేకరించిన పంటను భద్రపరచటం, అనుకూలమైన సమయంలో ప్రాసెస్ చేయటం ఈ విభాగం పాత్ర. దీనిని ప్రముఖ అర్గానిక్ రైతు, శ్రేష్ట ఫార్మ్ డైరెక్టర్ వుయ్యూరు సాంబిరెడ్డి బాధ్యతగా కంపెనీ నిర్ణయించింది. ఈ ప్రాంతంలో సేంద్రీయ వ్యవసాయాన్ని గతంలో ఏపి సీడ్ సర్టిఫికేషన్ అధారిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ త్రివిక్రమ్‌రెడ్డి పరిశీలించారని, ఆ సమయంలో తొమ్మిది మంది రైతులను ఆర్గానిక్ రైతులుగా, మరో 21 మంది రైతులను గుడ్ అగ్రికల్చర్ ప్రాక్టీస్(గాప్) సర్టిఫికేట్ కు ఎంపికచేశారని, అలాగే వ్యవసాయ రంగంలో వినూత్న ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టిన శ్రేష్ట ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీని ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం దత్తత తీసుకున్నట్లు సాంబిరెడ్డి చెప్పారు.

ఇక సాంకేతికను పరిశీలిస్తే....:-టెక్నాలజీ పార్టనర్స్‌గా బ్లూనెంబర్, ఏరో స్పేసియల్, నియో ఆరా, ఫుడ్ లెన్స్ శ్రేష్ట ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ అమెరికాకు చెందిన బ్లూనెంబర్ ఫౌండేషన్ భాగస్వామ్యం పొందింది. ఇండియా డివిజన్‌లో బ్లూనెంబర్ ఫౌండేషన్ భాగస్వామ్యం కలిగిన ఏకైక కంపెనీ ఇదే. దీనిలో ప్రతి రైతుకు ఆదార్ నంబర్‌లాగా ఓ గుర్తింపు నంబర్ ఉంటుది. దీనికి సంబంధించిన మొబైల్ యాప్‌లో రైతుకు కేటాయించిన నెంబర్ ఆధారంగా రైతు పండించే పంట, విస్తీర్ణం, మొత్తంగా రైతు వివరాలన్నీ పొందుపరుస్తారు. రైతు తన వివరాలను, ఉత్పత్తులను ఈ కామర్స్ వెబ్‌సైట్‌లోనూ ఈ నెంబర్‌ద్వారా ప్రమోట్ చేసుకోవచ్చు. రెండవదిగా 'స్ప్రెయింగ్'. రైతులు డ్రోన్‌ల ద్వారా పంటలకు పురుగుమందులు స్ప్రేచేస్తున్నారు. దీనికోసం శ్రేష్ట ఫార్మ్ 'ఏరో స్పేసియల్' కంపెనీతో టైఅప్ అయ్యింది. వీరు ఉపయోగించే డ్రోన్‌లను ఒక్కసారి చార్జింగ్ చేస్తే మూడు ఎకరాలకు స్ప్రేచేస్తారు. కంపెనీతో భాగస్వామ్యం పొందిన నేపధ్యంలో శ్రేష్ట సభ్యులకు మరింత చౌకగా స్ప్రెయింగ్ ఉంటుంది. తదుపరి జర్మనీ బేస్డ్ 'నియో ఆరా' కంపెనీతో భాగస్వామ్యం ఉంది. అగ్రికల్చర్‌లో తొలిగా శ్రేష్ట ఫార్మ్‌తోనే ఈ కంపెనీ టైఅప్ అయ్యింది. దీనిలో ప్రధానంగా ఎక్స్‌పీరియన్స్ ఫార్మింగ్ నుంచి డేటా బేస్ ఫార్మింగ్‌వైపు మరలటం. పూర్వీకులు అనుసరించిన వ్యవసాయ పద్దతులను అవలంభించటం ఎక్స్‌పీరియన్స్ ఫార్మింగైతే, సాగుకు సంబంధించి పూర్తి సమాచారం కటిగి వ్యవసాయం చేయటం, అంటే సాగు విస్తీర్ణం, దానికి కావలసిన నీటి వసతి తదితరాలను సాంకేతికంగా గుర్తించటం. దీనిలో సెన్సార్లు, సోలార్ అధారంగా టవర్ ఉంటుంది. గాలి, భూమిలో తేమ శాతం తెలుసుకోవటం. పంటకు ఎంత మొతాదులో నీరు అవసరం, ఎప్పుడు నీరు పెట్టాలి, తేమ ఎంత ఉంది తదితర వివరాలను సెన్సార్లు ఎప్పటికప్పుడు తెలియజేస్తుంటాయి. మరో విధానం 'ఫుడ్ లెన్స్'. దీని ద్వారా రైతు సాగు చేసే పంటలకు శాటిలైట్ మ్యాపింగ్ ఉంటుంది. పంట ఎక్కడ బాగుంది, ఎక్కడ తెగులు సోకింది, ఏమేరకు దెబ్బతిందన్న వివరాలను గుర్తించొచ్చు. ఇది వారం వారం పంటల పరిస్థితిని వివరిస్తుంది. తద్వారా రైతు నష్టపోకుండా సకాలంలో తగిన పిచికారి చేసుకోవచ్చు. ఈ నాలుగు టెక్నాలజీ కంపెనీలను మోనిటరింగ్ చేసేందుకు మరో కంపెనీ 'అగ్రి డిఎన్ఏ వెంచర్స్' ద్వారా శ్రేష్ట ఫార్మ్ ప్రొడ్యూసర్స్ పనిచేస్తుంది.



శ్రేష్ట ఫార్మ్‌ను విజిట్ చేసిన అగ్రికల్చర్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రైనర్స్



కొల్లిపరలోని శ్రేష్ట ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ



భూమిలో అమర్చిన సాయిల్ టెస్టింగ్ సెన్సార్

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో లాభసాటి వ్యవసాయమే లక్ష్యం

-నెర్ల నరేంద్రరెడ్డి, సీఈవో, శ్రేష్ట ఫార్మ్ ప్రొడ్యూసర్స్ కంపెనీ



వ్యవసాయానికి సాంకేతికతను జోడించి, లాభపాటి వ్యవసాయం లక్ష్యంగా శ్రేష్ట ఫార్మ్ ప్రొడ్యూసర్స్ కంపెనీ ఏర్పాటు చేశాం. దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను, వారందించే సబ్సిడీని ఉపయోగించు కుంటున్నాం. ఇప్పటికే మా వద్ద దాదాపు 270 మంది రైతులున్నారు. మరో 60 మంది రైతులు ఆసక్తిగా ఉన్నారు. గుంటూరు జిల్లా మొత్తంగా విస్తిరించాలన్నదే లక్ష్యం. మా టెక్నాలజీ పార్టనర్స్‌గా బ్లూనెంబర్ ఫౌండేషన్, ఏరో స్పేషియర్, నియో ఆరా, ఫుడ్ లెన్స్ కంపెనీలున్నాయి. వీటిని అన్నింటి సాంకేతికతను సమన్వయం చేసుకుంటూ అగ్రి డిఎన్ఎ వెంచర్స్ ద్వారా శ్రేష్ట ఫార్మ్ ప్రొడ్యూసర్ కంపెనీ సాగుతోంది. ప్రస్తుతం కారం, పసుపు, మినపగుళ్ళు, కందిపప్పు ప్రాసెస్ చేస్తున్నాం. ఏడాది కాలంలో కనీసం 30 ఉత్పత్తులను మార్కెట్‌లోకి తెవాలన్నది లక్ష్యం. త్వరలో ఆచార్య ఎన్‌జిరంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీతో మరో కొత్త ప్రాజెక్టుకు ఎంవోయూ కుదుర్చుకుంటాం. మా కంపెనీ గురించికాని, సాంకేతికత గురించిగాని తెలుసుకోవాలంటే డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.శ్రేష్ట.ఫామ్ వెబ్‌సైట్‌లోగాని, 7778889297 నెంబరులోగాని తెలుసుకోవచ్చు.

పొలంలో సెన్సార్లు, సోలార్‌తో ఏర్పాటు చేసిన ఐఓటి టవర్





శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఓఎస్‌డి డి.రమేష్

తక్కువ నీటితో పంటల సాగు

ప్రజాశక్తి. -నరసరావుపేట

సూక్ష్మ నీటి సేద్యం ద్వారా తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు పండిచేందుకు అవకాశం ఉంటుందని పల్నాడు జిల్లా సూక్ష్మ నీటి సేద్యం అధికారి సిహెచ్. ఆంజనేయులు అన్నారు. స్థానిక రామిరెడ్డి పేటలోని జిల్లా సూక్ష్మ నీటి సాగు అధికారి కార్యాలయంలో శనివారం 20 మంది ఫిట్టర్‌లకు సూక్ష్మ నీటి సేద్యం పరికరాల అమరికపై సంబంధిత శాఖ అధికారుల ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ.ఎస్.డి (జనరల్) డి.రమేష్ శిక్షణ ఇచ్చారు. శనివారం తరగతి గదిలో నిర్వహించిన శిక్షణకు సంబంధించి మరో 5 రోజులపాటు క్షేత్ర స్థాయిలో సందర్శన నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మైక్రో ఇరిగేషన్ ఇంజనీర్ ఎం.బద్దునాయక్, సూక్ష్మ నీటి సేద్యం పరికరాలకు సంబంధించి ఆయా కంపెనీల జిల్లా కోఆర్డినేటర్, మైక్రో ఇరిగేషన్ ఏరియా అధికారులు పాల్గొన్నారు.



ఆన్‌లైన్ మోసాలపై కొత్తపల్లిలో కళాజాత

ప్రజాశక్తి-విజయపురిసౌత్

రిజర్వ్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సౌజన్యంతో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ కర్నూల్ సహకారంతో మాచర్ల మండలంలోని కొత్తపల్లి లో శుక్రవారం రాత్రి బ్యాంకింగ్ పథకాలపై రాంబాబు కళాజాత బృందం వివిధ పాటలు, కళలు ద్వారా అవ గాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్స్ మాదాసు రాజబాబు, ఏలూరి నాగరాజులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వ రంగ బ్యాంకులు అందించే పథకాలపై అవగాహన కలిగి ఉండాలని,సైబర్ నేరాలు పెరిగిన నేపథ్యంలో వాటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు సైబర్ క్రైమ్ ఆఫీస్ టోల్ ఫ్రీ నెంబర్ 19 30 నెంబర్ కు మూడు రోజుల్లో తెలియ జేయాలని కోరారు. కార్యక్రమంలో వివోఎలు,డ్వాక్రా మహిళలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కళాకారులు టీమ్ లీడర్ మాగులూరి రాంబాబు, పులిమెల భాస్కరరావు ప్రదర్శించిన కళలు ఆకట్టుకున్నాయి.

రీ సర్వే పనులపై సమీక్ష

ప్రజాశక్తి-నాదెండ్ల



రీ సర్వే పనులపై మండలంలోని సాతులూరు గ్రామ న చివాలయంలో రైతులతో శని వారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహ శీల్దార్ ఎవి రమణ హాజరయ్యారు. రీ సర్వే పనులపై రైతులు సహకరించాలని, సర్వే చేసి ముందు వారికి తెలియ జేస్తామని చెప్పారు. రైతులు వారి బ్యాంకు ఖాతా జిరాక్స్ ,ఆధార్ కార్డు జిరాక్స్, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలను గ్రామ విఆర్ఓ కు అందజేయాలని సూచించారు. రీ సర్వే పనులు జరుగుతున్న ప్పుడు రైతులు వారి పొలం వద్ద ఉండి హద్దులను చూసు కోవాలని, పొలం వద్ద సమస్యలు ఉన్నట్లయితే తహశీల్దార్ కార్యాలయంలో తెలియజేయాలని చెప్పారు.

సరస్వతి సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణంపై

అభ్యంతరాలుంటే చెప్పండి



చెన్నాయపాలెంలో నిర్వహించిన ప్రజావేదికలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్

మాచవరం-ప్రజాశక్తి

మండలంలలోని చెన్నాయిపాలెంలో సరస్వతి సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణాలపై ప్రజా వేదికను పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఈ సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణానికి ప్రజలు తమ అభ్యంతరాలు ఉంటే నేరుగా సభ దృష్టికి గానీ లిఖిత పూర్వకంగా గానీ ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. పల్నాడు ప్రాంతంలో నాలుగైదు సిమెంట్ ఫ్యాక్టరీలు ఉన్నాయని, వీటితో పాటు నూతనంగా సరస్వతి సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపడుతున్నారని వీటిలో సిమెంట్ తయారీ, ధర్మల్ పవర్ స్టేషన్ను, అలాగే పర్యావరణ అనుమతులు ఉంటా యన్నారు. ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి సుమారు 1200 ఎకరాల భూమిని రైతుల వద్ద నుంచి కొనుగోలు చేశారని, దీని నిర్మాణం చేపట్టేందుకు తంగెడ, ముత్యాలం పాడు, చెన్నై పాలెం, వేమవరం గ్రామాల ప్రజలు, రైతులు తమ అబిప్రాయాలను తెలియజేయవచ్చని చెప్పారు. ప్రజాభి ప్రాయ సేకరణను ప్రభుత్వం దృష్టికి తీసు కెళ్తామన్నారు సరస్వతీ సిమెంట్ ఫ్యాక్టరీ డైరెక్టర్ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ అందరి ప్రోత్సాహంతోనే ఈ ఫ్యాక్టరీ నడిపిస్తామన్నారు.

జడ్పిటిసి శివ యాదవ్ మాట్లాడుతూ ఇప్పటికే ఈ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు ఆలస్యమయ్యాయని త్వరగా నిర్మాణం చేపట్టి చెన్నాయపాలెం భీమవరం గ్రామాల్లో ఒక జూనియర్ కాలేజీని ఏర్పాటు చేయా లని ఈ రెండు గ్రామాల్లో మౌలిక వస తులపై దృష్టి పెట్టి ల్యాండ్ డెవలప్మెంట్ , నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిం చాలని కోరారు. ఫ్యాక్టరీ నిర్మాణం అనం తరం అర్హులైన వారికి ఉద్యోగాలు కల్పిం చాలని ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని కోరారు. సొసైటీ మాజీ అధ్యక్షులు వట్టె రామిరెడ్డి మాట్లాడుతూ తమ గ్రామంలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉందని, ఫ్యాక్టరీ నిర్మా ణం చేపడితే ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉంటాయని, వెంటనే ఫ్యాక్టరీ నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరారు. ఫ్యాక్టరీ నలుమూలల ఉన్న గ్రామాలను దత్తత తీసుకొని వాటి అభివృద్ధికి యాజమాన్యం కృషి చేయాలని అన్నారు. సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం అనంతరం భూములు ఇచ్చిన రైతులకు బ్యాంకుల ద్వారా ఒక్కో రైతుకు రెండు లారీలను, రుణ సహాయం అందజేసి వారిని యజమానులు చేయడమే తమ లక్ష్యమని యాజమాన్యం చెప్పింది.

కార్యక్రమంలో డిఆర్‌ఒ వినాయకం, పొల్యూ షన్ అధికారి మల్లేష్, జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి, సర్పంచులు,ఎంపిటిసిలు పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరంతో విద్యార్థులకు మేలు



అవగాహన కల్పిస్తున్న సెబ్ ఎస్ఐ వీరవల్లి సైమన్

ప్రజాశక్తి-ఈపూరు

వేసవి విజ్ఞాన శిబిరం విద్యార్థులకు మేలు చేకూరుస్తుందని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఎస్సై వీరవల్లి సైమన్ అన్నారు. మండల కేంద్రమైన ఈపూరు శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలలో పుస్తక పఠనం ఎంతో విజ్ఞానాన్ని అందిస్తుందన్నారు. తాను ప్రభుత్వ ఉద్యోగం సాధించడంలో గ్రంథాలయం సహకారం ఉందన్నారు. పోటీ పరీక్షలలో విజయాలకు గ్రంథాలయాలు దోహదం చేస్తాయన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదువులో రాణించాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకులు గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు.



సర్వే నిర్వహిస్తున్న రెవెన్యూ, ఫారెస్ట్, పంచాయతీరాజ్ శాఖాధి కారులు

నకరికల్లు - శివాపురం తండా రహదారి సర్వే

ప్రజాశక్తి-నకరికల్లు

నకరికల్లు నుండి శివాపురం తండా వెళ్లే రహదారి నిర్మాణం విషయమై రెవెన్యూ, ఫారెస్ట్, పంచాయతీరాజ్ శాఖాధికారుల సమక్షంలో శనివారం సర్వే నిర్వహించారు. రహదారి నిర్మాణంలో భాగంగా 560 మీటర్లు ఫారెస్ట్ భూమిగా గుర్తించినట్లు తహశీల్దార్ సురేష్ తెలిపారు. సర్వేలో పంచాయతీరాజ్ అధికారులు, అటవీశాఖ అధికారులు, సర్వే సిబ్బంది, సర్పంచ్ సక్రు నాయక్ పాల్గొన్నారు.

భూసార పరీక్షలు పట్టాలెక్కేనా?

లక్ష్యాలతో ఈ సీజన్ నుండి ప్రారంభం!

ప్రజాశక్తి - పెదకూరపాడు

రైతుల కోసం ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయటం ఆహ్వానించదగ్గ పరిణామం. విత్తనం నుంచి విక్రయం వరకు రైతు భరోసా కేంద్రాల ద్వారా సేవలందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించింది. వ్యవసాయ రంగంలో వచ్చే సమస్యలకు సర్వ రోగ నివారిణి ఆర్.బి.కె అని సిబ్బంది ప్రచారం ఊదరగొట్టారు. ఆచరణలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే సామెతను గుర్తుచేస్తుంది. ఖరీఫ్ కు సమాయత్తం పేరుతో పల్నాడు జిల్లా వ్యవ సాయ శాఖ దాని అనుబంధ శాఖల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో 9,37, 601 ఎకరాల సాగు భూమి ఉన్నది. మండలంలో 29 వేల ఎకరాలు ఉన్నది .ఈ సాగు భూమిలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మట్టి పరీక్షలు నిర్వహించాలని శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారు. గత ప్రభుత్వంలో గ్రామానికి 100 నుంచి 150 ఎకరాల్లో పరీక్షలు నిర్వ హించేవారు. ఈ సీజన్ నుండి పరీక్షలు నిర్వ హించాలని ప్రభుత్వం లక్ష్యాలు నిర్దేశించారు.

జిల్లా వ్యాప్తంగా 421 రైతు భరోసా కేంద్రాలు ఉన్నాయి. మండలంలో 14 రైతు భరోసా కేంద్రాలు ఉన్నాయి. ఒక్కొక్క రైతు భరోసా కేంద్రం పరిధిలో 30 టెస్టులు చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతో ఈ ప్రక్రియ చేపట్టనున్నారు.

మట్టి తీసే విధానం

పొలంలో 'వి' ఆకారంలో 10 నుండి 12 చోట్ల మట్టి తీయాలి. అడుగు లోతు ఉండాలి. ఆ మట్టిని నీడలో ఆరబోయాలి. దానిని నాలుగు భాగాలుగా చేయటం. రెండు



భాగాలు మట్టి ఒక అర కేజీ వచ్చేవరకు తీసుకొని ప్యాక్ చేస్తారు. దానిని కేటాయించిన ల్యాబ్ కు పంపుతారు.

పరీక్షల వల్ల లాభాలు

భూ సారములో వచ్చిన మార్పులను తెలుసుకోవడానికి భూసార పరీక్షలు బాగా ఉపయోగపడతాయి. సూక్ష్మ పోషకాలు స్థూల పోషకాలు ఎలా ఉన్నాయో తెలుసుకోవచ్చు. దీని ద్వారా పొలానికి కావలసిన ఎరు వులు అందించ వచ్చు. మట్టి ఆరోగ్యంగా ఉంటే అధికదిగుబడులు పొందేందుకు అవకాశం ఉంటుంది.



మండల వ్యవసాయ శాఖాధికారి శాంతి

మట్టి పరీక్షలు నిర్వహిస్తాం

ఒక్కొక్క రైతు భరోసా కేంద్రానికి 30 మట్టి నమూ నా పరీక్షలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించి నట్లు పెదకూరపాడు మండల వ్యవసాయ శాఖ అధికారి శాంతి తెలిపారు. ఈ పరీక్షలు త్వరలో నిర్వ హిస్తామని, వీటిని చేయడం వల్ల మేలు జరుగుతుందని చెప్పారు.

ఆదివారం కూడా విద్యుత్ బిల్లులు చెల్లించొచ్చు

ప్రజాశక్తి-మాచర్ల

మాచర్ల, వెల్దుర్తి, దుర్గి మండలాల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు తమ బిల్లులు చెల్లించేందుకు ఆదివారం కూడ కార్యాలయాలలో ఏర్పాట్లు చెసినట్లు డిఇఇ ఏ రామయ్య తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సంస్థకు సహకారం అందించేందుకు ముందుకు వచ్చి పాత బకాయిలు, ప్రస్తుత బకాయిలు చెల్లించవలసిందిగా రామయ్య సూచించారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మహానాడుకు తరలివెళ్లిన టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి-నరసరావుపేట



నారా లోకేష్ తో డాక్టర్ చదలవాడ అరవిందబాబు

రాజమండ్రిలో టిడిపి ఆధ్వర్యంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి నరసరావుపేట నియోజక వర్గం నుండి టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ డాక్టర్ చదలవాడతో ముచ్చటించారు. నరసరావుపేటలో టిడిపి బలోపేతానికి డాక్టర్ చదలవాడ చేస్తున్న కృషిని కొనియాడారు. నియోజకవర్గంలో వైసిపి అక్రమాలపై లోకేష్ కు డాక్టర్ చదలవాడ వివరించినట్లు నరసరావుపేట టిడిపి కార్యాలయ వర్గాలు తెలిపాయి.

తవ్విన రోడ్డు పూడ్చండి



తాడేపల్లిలో తవ్వేసిన సిమెంట్ రోడ్డు

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని కొత్తూరు ఆంజనేయస్వామి గుడి వద్ద నుంచి నెహ్రూ బొమ్మ సెంటర్ వరకు మెయిన్ లైన్ పైపు లైన్ నిర్మాణం కోసం ఇటీవల సిమెంటు రోడ్డును తవ్వారు. పైపులైన్ వేసి నెల రోజులవుతుంది. రోడ్డు ఇంత వరకు వేయలేదు. ఫలితంగా తవ్విన ప్రాంతంలో కార్లు, ఇతర వాహనాలు దిగబడి పోతున్నాయి. ఆటోలు సరిగ్గా తిరగడం లేదు. ఆర్‌టిసి బస్సులు ఊర్లోకి రావడంలేదు. దీంతో విజయవాడ నగరం వివిధ పనులకు వెళ్లే ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రోడ్డు తవ్వి పూడ్చక పోవడంతో రోడ్డు కుచించుకుపోయి తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనదారులు కింద పడి గాయాల పాలవుతున్నారు. వెంటనే రోడ్డు పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజల బాధలు తీర్చండి : సిపిఎం

పైపులైన్ నిర్మాణం కోసం తవ్వేసిన రోడ్డును పూడ్చివేయాలని ప్రజల ఇబ్బందులను తొలగించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో కోరారు. ఇప్పటికే పట్టణంలోకి మంగళగిరి, విజయవాడ నుంచి బస్సుల రాకపోకలు నిలిచిపోయాయన్నారు. రోడ్డు తవ్వి అలాగే వదిలేయడంతో వాహన దారులు ఇక్కట్లకు గురవుతున్నారు. వెంటనే పూర్తి చేయాలని కోరారు.

టెండర్లు పిలిచాం

త్వరలో పూర్తి చేస్తాం: ఎఇ ప్రవీణ్‌కుమార్

కొత్తూరు ఆంజనేయస్వామి గుడి నుంచి నెహ్రూ బొమ్మ సెంటర్ వరకు తవ్విన రోడ్డును పూడ్చి మరలా సిమెంటు రోడ్డు వేయడానికి టెండర్లు పిలిచామని ఎఇ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. పైపులైను పనులు మెయిన్ రోడ్డు వెంట అమరారెడ్డి స్థూపం వరకు పనులు పూర్తి చేయాల్సి ఉందన్నారు.

అక్కడి వరకు వరకు రోడ్డు కం డ్రెయిన్ పనులు చేపట్టడానికి రూ.20 లక్షలతో టెండర్లు పిలిచామన్నారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి-పెదకాకాని

పెదకాకాని మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఆదివారం ఉదయం 7.00 గంటల నుండి ఉదయం10.00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని టౌన్ ఫోర్ సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పిహెచ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు.132 కెవి గుంటూరు-1 సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు తెలిపారు. ఈ విషయమై విని యోగదారులు సహకరించాల్సిందిగా కోరారు.



జెవీకే యూనిఫారం క్వాలిటీ కంట్రోల్ పరీక్షలు

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరానికి జగనన్న విద్యా కానుక (జెవికె) కిట్లు నిడుబ్రోలు జిల్లా పరిషత్ పాఠశాల స్టాక్ పాయింట్ కు పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో జెవికె కిట్లలో భాగంగా యూనిఫారం దుస్తుల క్వాలిటీ పరీక్షలను ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎఇ బి. సుబ్బారావు శనివారం స్టాక్ పాయింట్ లో పరీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెలాఖరులోపు జెవికె కిట్లు పూర్తిస్థాయిలో పంపిణీ జరుగుతుందని పేర్కొన్నారు. పొన్నూరు ఎపిఎం గోపి, సీఆర్పీలు పాల్గొన్నారు.

పెనుమాకలో గృహపత్రాలు అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి

రాజధానిలో భాగమైన పెనుమాకలో శనివారం ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. పెనుమాక 1, 2 సచివాలయాల పరిధిలో 261 మందికి, కృష్ణాయపాలెంలో 26 మందికి ఆయా లేఅవుట్ల వద్ద పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలో సుమారు 23 వేల మందికి ఇళ్లస్థలాలు, రెండు వేల మందికి టిడ్కో గృహాలు ఇస్తున్నట్లు తెలిపారు. 20 రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.






నెహ్రూకు ఘన నివాళి

ప్రజాశక్తి-మంగళగిరి

భారతదేశ తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా శనివారం మంగళగిరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి షేక్ సలీం మాట్లాడుతూ నెహ్రూ ప్రధాని హయాంలో చేసిన అభివద్ధి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కె.కృష్ణారావు చౌదరి, ఎం. రత్న గోపాల్, జి సాంబశివరావు, కె.చిక్కయ్య, టి వెంకటేశ్వరరావు, కె.శేఖర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలి

భారత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ 59వ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. స్థానిక మారీసుపేటలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో తొలుత నెహ్రూ చిత్రపటానికి నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెప్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చందు సాంబశివుడు మాట్లాడుతూ దేశానికి నెహ్రూ అనిర్వచనీయమైన సేవలందించారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు పి.నాగసూర్య శశిధరరావు, పి.శివకుమార్, భమా రమేష్, పృథ్వి, శంకరరావు, స్టీవెన్‌బాబు, రాయప్ప పాల్గొన్నారు.





రేపు గుంటూరులో పత్తి రైతుల సదస్సు



మాట్లాడుతున్న కాటన్ అసోసియేషన్ అధ్య క్షులు పి.రాఘవరావు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్థానిక కాటన్ అసోసియేషన్ హాలులో ఈనెల 29న పత్తి రైతుల సదస్సు జరుగుతుందని కాటన్ అసోసియేషన్ అధ్యక్షులు పి.రాఘవరావు తెలిపారు. తమ అసోసియేషన్‌తో పాటు ఎపి టెక్స్‌టైల్ మిల్స్ అసోసియేషన్, ఎపి కాటన్ సీడ్స్ క్రషర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ సదస్సు జరుగుతుందని శనివారం ఆయన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఎపి టెక్స్‌టైల్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు రఘురామిరెడ్డి, ఎపి కాటన్ సీడ్స్ క్రషర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రసాద్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ ఈ సదస్సుకు పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి కె. సునీత హాజరు కానున్నట్టు చెప్పారు.

పత్తిలో సమగ్ర యాజమాన్య రైతు ప్రదర్శనా క్షేత్రాల ద్వారా అధిక దిగుబడి సాధించినట్టు తెలిపారు. రైతులతో కలసి తమ అసోసియేషన్ ప్రతినిధులు, వ్యవసాయశాఖ అధికారుల సహకారంతో కృష్ణా జిల్లా పరిటాల,గుంటూరుజిల్లా బేజాత్పురం, పల్నాడుజిల్లా దాచేపల్లి, లింగారావుపాలెం గ్రామాల్లో వేర్వేరుగా 107 ఎకరాల్లో నాలుగు చోట్ల పత్తిసాగు చేసినట్టు తెలిపారు. రైతులు కోరుకున్న బిటి విత్తనాలు, ఎరువులు,పురుగు మందులు అందించి ఎకరాకు 20 క్వింటాళ్ల దిగుబడి సాధించినట్టు తెలిపారు. పెట్టుబడి ఎకరాకు రూ.25వేల నుంచి రూ.30 వేలు మాత్రమే ఖర్చు అయిందన్నారు. గులాబి పురుగు నివారణకు ప్రత్యేకంగా లింగార్షక బుట్టలు ఏర్పాటు చేసి సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టి చీడపీడలనుంచి బయట పడేలా చేశామన్నారు. మోడల్ ప్లాట్ల రైతులందరీ చేత ఒకేసారి పురుగుమందులు ట్రాక్టర్,స్ప్రేయర్ల ద్వారా పిచికారి చేసినట్టు తెలిపారు. ప్రదర్శన క్షేత్రాల ద్వారా నాణ్యమైన పత్తి, అధిక దిగుబడి సాధించినట్టు తెలిపారు. ఈ ప్రదర్శనా క్షేత్రాలను క్రమంగా విస్తరింపచేసి రైతులకు సహాయం చేయనున్నట్టు చెప్పారు. తద్వారా నాణ్యమైనపత్తి మార్కెట్‌లోకి తీసుకురావడం వల్ల ధరలుకూడా బాగా వస్తాయన్నారు. సమావేశంలో టెక్స్‌టైల్ మిల్స్ అసోసియేషన్ కార్యదర్శి సామినేని కోటేశ్వంరావు, అభ్యుదయరైతు మేకల లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం కూడా విద్యుత్ బిల్లులు చెల్లించొచ్చు

ప్రజాశక్తి-తెనాలి : విద్యుత్ వినియోగదారులు సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి సహకరించాలని విధ్యుత్ ఈఈ వివి చిరంజీవి శని వారం కోరారు. శలవు రోజైనప్పటకీ ఆదివారం కూడా విద్యుత్ రెవిన్యూ కార్యాలయాలు పనిచేస్తాయని, వినియోగదారులు బిల్లులు చెల్లించవచ్చన్నారు. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. ఏపిసిపి డిసిఎల్.ఇన్ వెబ్‌సైట్‌లో కూడా విద్యుత్ బిల్లులు చెల్లించ వచ్చని వివరించారు.

మృతుల కుటుంబాలకు పరిహారం

ప్రజాశక్తి-తాడేపల్లి : శుక్రవారం కృష్ణానదిలో ప్రమాదవశాత్తు ఈతకు వెళ్లి మృతిచెందిన డేరంగుల శివశంకర్, డేరంగుల కృష్ణయ్య కుటుంబాలకు స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి రూ.25 వేలు చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. శనివారం మృతుల కుటుంబాలను వైసిపి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణు గోపాలసోమిరెడ్డి, ఇ.డేవిడ్‌రాజులతో కలిసి కుటుంబ సభ్యు లకు సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే పంపిన రూ.50 వేలను ఇరు కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.



పర్యావరణపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రవాణాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఆ శాఖ అధికారులు,ట్రాఫిక్ పోలీసులు శనివారం పర్యావరణ పరిరక్షణతీసుకోవాల్సిన చర్యలపై స్థానిక హిందూ కళాశాల నుంచిర్యాలీ నిర్వహించారు. జీవన విధానంలో పర్యావరణ పరిరక్షణ ఒక భాగం అనే నినాదంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. వాతావరణ కాలుష్యం, ఇంధనం వాడకం వల్ల వస్తున్న కాలుష్యం, వాతావరణ పరిరక్షణ గురించి, వాతావరణంలో మార్పులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.రవాణాశాఖ అధికారులు గోపాల్, తోట రాఘవరావు, కె.మల్లేశ్వరి, డి.సౌజన్య, డిఎల్‌బిజె ప్రసాద్, ఉషాకిరణ్, మధుసూధన్, నగర ఈస్ట్ ట్రాఫిక్ సిఐ నిస్సార్ బాషా గారు, వెస్ట్ ట్రాఫిక్ సి ఐ అక్కేశ్వర రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.



రమణి, మురళి ను జ్ఞాపికతో సత్కరిస్తున్న ఎన్టీఆర్ ఉత్సవ కమిటీ సభ్యులు

బుర్రకథ కళాకారిణి రమణికు సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, సినీ మాటల రచయిత బుర్రా సాయి మాధవ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శకపురుషుని శతజయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక పెమ్మసాని థియేటర్లో శనివారం ఎన్టీఆర్ నటించిన బొబ్బిలి పులి చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శిం చారు. శతాబ్ది ఉత్సవాల్లో రోజుకొక కళా కారులను సత్కరించే కార్యక్రమంలో భాగంగా ప్రముఖ ప్రముఖ హరికథ, బుర్రకథ కళాకారిణి యేమినేని రమణి ను టిడిపి అధికార ప్రతినిధి వీరవల్లి మురళి, కనగాల నాగభూషణం, సయ్యద్ నిజాముద్దీన్, షేక్ శుభాని తదితరులు ఎన్టీఆర్ జ్ఞాపికను అందించి సత్కరించారు. కార్యక్రమంలో థియేటర్ కమిటీ సభ్యులు పెమ్మసాని పోతురాజు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, దేవరపల్లి భవాని, ఎన్టీఆర్ జగన్, ముప్పానేని రాఘవరావు, దేవిశెట్టి భాస్కర్, కుదరవల్లి శ్రీనివాసరావు, కంకిపాటి శ్రీనివాస్, ముళ్ళపూడి వెంకట్, నరసయ్య, నల్లూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

29న గుంటూరు ఛానల్ రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

గుంటూరు ఛానల్ పొడిగించాలని నిర్వహించే రౌండ్‌టేబుల్ సమావేశం జయప్రదం చేయాలని రైతు సంఘం నాయకలు కోరారు. శనివారం ప్రత్తిపాడు బస్టాండ్ సెంటర్‌లో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్, నాయకులు కుర్రా హరిబాబు, కె ఆదినారాయణ, కాకుమాను నాగేశ్వరరావు, బి లక్ష్మణరావు తదితరులు కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు ప్రత్తిపాడు లోని అక్షయ విద్యాలయంలో మే 29న నిర్వహించే రౌండ్‌టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పాల్గొంటారని, గుంటూరు ఛానల్ ప్రత్తిపాడు నియోజకవర్గంలో చాలా కీలకమైనదని , రాజకీయపార్టీలు, ప్రజాసంఘాలు, రైతులు పెద్ద సంఖ్యలో రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొనాలని కోరారు.


కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు


శిక్షణలో పాల్గొన్న చిన్నారులకు ప్రశంసాపత్రాలు అందచేస్తున్న స్కూల్ సెక్రెటరీ, ప్రిన్సిపాల్ తదితరులు

కెఎల్‌పి స్కూల్లో ముగిసిన వేసవి శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి పబ్లిక్ స్కూల్‌లో వేసవి శిక్షణా శిబిరం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా సంగీత వాయిద్యాలు, నృత్యాలతో అలరించారు. కర్రసాము ప్రదర్శన ఆకట్టుకుంది. వెస్టన్ డ్యాన్స్, ఆర్ట్స్, క్రాఫ్ట్స్, కుకింగ్, చెస్, రీడింగ్‌బుక్స్, క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ మొదలైన శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ మాట్లాడుతూ వేసవిలో ఈ శిక్షణకు పిల్లలను ప్రోత్సహించిన తల్లిదండ్రుల్ని అభినందించారు. ఈ శిబిరం వల్ల పిల్లల్లో మంచి ఆలోచనా శక్తి, శారీరక ధారుఢ్యం పెంపొందుతుందని చెప్పారు. పాఠశాల ప్రిన్సిపాల్ వై.రధినీచౌదరి మాట్లాడుతూ పిల్లల బాల్యం ఆనందంగా, ఆహ్లాదంగా ఎదగాలని, అందుకే స్కూలు యాజమాన్యం విద్యార్థులను ఆరోగ్యకరమైన, అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ వేసవి శిబిరం సంప్రదాయ ఆటలతో పిల్లలకు ఎంతో ఆహ్లాదంగా గడిచిందని చెప్పారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందచేశారు.

ప్రాచీనయుద్ధ కళలను కాపాడుకోవాలి

- నగర మేయర్ కావటి శివనాగమనోహర్‌నాయుడు

ప్రజాశక్తి-గుంటూరు :ప్రాచీన యుద్ధకళలు భారతదేశ సొంతమని, యువత వాటిని కాపాడుకోవాలని గుంటూరు నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా మే 21న సిలంబం (కర్రసాము) అసోసియేషన్ ఆఫ్ ఇండియ ఆధ్వర్యంలో కోయం బత్తూర్‌లో జరిగిన 4వ జాతీయ స్థాయి సిలంబం ఛాంపియన్‌షిప్ 2023లో గుంటూరు నగరానికి చెందిన విద్యార్థులు వివిధ కేటగిరీలలో గోల్డ్, సిల్వర్ బ్రాన్జ్ మెడల్స్ సాధించి జూన్‌లో సింగపూర్‌లో జరిగే అంతర్జాతీయ సిలంబం చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికయ్యారు. ఆయా విద్యార్థులను మేయర్ శనివారం ఆయన ఛాంబర్‌లో అభినందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గుంటూరుకు చెందిన బండి అక్సా కీర్తన గోల్డ్ మెడల్, బండి సంధ్యారాణి గోల్డ్ మెడల్, ఓలేటి సుస్మిత సిల్వర్, బ్రాన్జ్ మెడల్స్, ఓలేటి సాయి కోటి ధీరజ్ 2 సిల్వర్ మెడల్స్, బుట్టి చేతన సాయి ప్రభ సిల్వర్, బ్రాంజ్ మెడల్స్, ఒంటెద్దు సంధ్యశ్రీ సిల్వర్ మెడల్స్ వివిధ కేటగిరీలలో సాధించటం ఎంతో అభినందిచదగ్గ విషయమన్నారు. కర్రసాము భారతీయ ప్రాచీన క్రీడ అని, ఇది దక్షిణ భారతదేశానికి చెందిన కళ అన్నారు.కర్రసాము ఒక సాహస క్రీడ అని బాలికలు తమను తాము కాపాడుకోవడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. నేటి ఆధునిక యుగంలో కుంగ్ఫూ, కరాటే వంటి వాటిని విద్యార్థులు నేర్చుకుంటున్నారని, అదేవిధంగా కర్రసాము కూడా నేర్చుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సిలంబం రాష్ట్ర చైర్మన్ ముంజంపల్లి శివకుమార్, కోచ్ కిరణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న మేయర్

గుప్తా కళాశాల విద్యార్థులకు ఐసిఐసిఐలో కొలువులు

ప్రజాశక్తి-తెనాలి : స్థానిక ఎన్ఆర్‌కె అండ్ కెఎస్సార్ గుప్త డిగ్రీ కళాశాల విద్యార్థులు క్యాంపస్ సెలక్షన్లలో ఉద్యోగాలు పొందారు. కళాశాల్లో శుక్ర, శని వారాల్లో ఐసిఐసిఐ బ్యాంక్ బృందం రిలేషన్ షిప్ మేనేజర్ ఉద్యోగాలకు ఇంటరవ్యూలు నిర్వహించారు. ఎంపిక ప్రక్రియలో పాల్గొన్న బిఎస్సీ, బికామ్, బిబిఏ చదువుతున్న పది మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందినట్లు ప్రిన్సిపల్ గోగినేవి విజయకృష్ణ తెలిపారు. ఎంపికైన విద్యార్థులు రూ.3లక్షలు వార్షిక వేతనం పొందుతారని బ్యాంక్ అధికారి పృధ్విరాజ్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పొట్టి శ్రీరాములు విద్యాసంస్థల అధ్యక్షులు నంబూరు వెంటకృష్ణమూర్తి, సెక్రటరీ కరస్పాం డెంట్ నూకల వెంకట వేణుగోపాల రావు, మేనేజర్ డి.శ్రీనివాసరావు, అధ్యాపకులు ఎం.దశరధరామిరెడ్డి, కె.వి రవికుమార్, ఎస్‌కె రఫి, ఎ.నాగరాజు అభినందించారు.


ఉద్యోగాలు పొందిన విద్యార్థులుతో కళాశాల యాజమాన్యం

రేపటి నుండి పాలీసెట్ కౌన్సెలింగ్



కౌన్సెలింగ్ షెడ్యూలు

తేదీ	ర్యాంకు
29వ తేదీ	1-12000
30వ తేదీ	12001-27000
31వ తేదీ	27001-43000
జూన్1వ తేదీ	43001-59000
2వ తేదీ	59001-75000
3వ తేదీ	75001-92000
4వ తేదీ	92001-108000
5వ తేదీ	108001- చివరి ర్యాంకు

ప్రజాశక్తి-గుంటూరు

పాలిటెక్నిక్ కళా శాలల్లో ప్రవేశాలకు సంబంధించి నిర్వహించిన పాలీసెట్ 2023లో అర్హత సాధించిన అభ్యర్థులకు ధృవపత్రాల పరిశీలన ఈనెల 29వ తేదీ నుండి జూన్ 5 వరకూ నిర్వహించనున్నారు. ఈమేరకు గుంటూరు జిల్లాలో నల్లపాడులోని ఎంబిటిఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజిలో హెల్ప్‌లైన్ సెంటర్ ఏర్పాటు చేశారు. కౌన్సెలింగ్‌కు హాజరయ్యే వారు ప్రాసెసింగ్ ఫీజుగా ఓసి, బిసిలు రూ.700లు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.250లు, ఆన్‌లైన్‌లో చెల్లించాల్సి ఉంటుంది. ధృవపత్రాల పరిశీలనకు హాజరయ్యే వారు ఫీజు రసీదు, పాలీసెట్ హాల్‌టిక్కెట్, ర్యాంకు కార్డు, పదో తరగతి ఉత్తీర్ణత ధృవపత్రం, 4 నుంచి 10వ తరగతుల వరకూ స్టడీ సర్టిఫికెట్లు, కుల, ఆదాయ ధృవపత్రాలు, ఓసి అభ్యర్థులైతే ఈడబ్ల్యుఎస్ సర్టిఫికెట్ వెంట తీసుకురావాల్సి ఉంటుంది.కాగా స్పెషల్ కేటగిరీ అభ్యర్థులైన ఎన్‌సిసి, పిహెచ్, స్పోర్ట్స్ కోటా అభ్యర్థులు విజయవాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజిలో కౌన్సెలింగ్‌కు హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. కావున అభ్యర్థులు నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం ధృవపత్రాల పరిశీల నకు హాజరు కావాలని ఎంబిటి ఎస్ పాలిటెక్నిక్ కాలేజి ప్రిన్సిపల్ టి.శేఖర్ తెలిపారు.

ఆహార పరిశ్రమలను ప్రోత్సహించాలి

గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమ క్రమబద్ధీకరణ పథకం (పీఎంఎఫ్ఎమ్ఈ) ద్వారా సూక్ష్మ తరహా ఆహార శుద్ధి పరిశ్రమలు ఏర్పాటును ప్రోత్సహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పిఎంఎఫ్ఎంఈ జిల్లా స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సూక్ష్మ తరహా ఆహార శుద్ధి పరిశ్రమల ఏర్పాటుకు, స్థాపించిన పరిశ్రమలకు ఆర్థిక, సాంకేతిక తోడ్పాటు కు పీఎంఎఫ ఎమ్ఈ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఆర్థిక సహాయం అంది స్తుందన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ప్రాజెక్టు వ్యయంలో పదిశాతం పెట్టుబడి పెడితే 90 శాతం బ్యాంకు ద్వారా రుణ సౌకర్యం కల్పించటంతో పాటు, రుణంలో 35 శాతం ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్నారు. వ్యక్తిగత ప్రాజెక్టులకు రూ.10 లక్షల వరకు, ఎఫ్‌పీఓలు ఏర్పాటు చేసే ప్రాజెక్టులకు రూ.20 లక్షల వరకూ ఆర్థిక సహాయం అందించటం జరుగుతుందన్నారు. జిల్లాలో డిమాండ్ ఉన్న సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల ఏర్పాటుపై రైతుభరోసా కేంద్రాల ద్వారా, పట్టణాల్లో మెప్మా, గ్రామీణ ప్రాంతాల్లో డీఆర్డీఏ అధికారులు విస్తతంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రాజెక్టులకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయంతో పాటు, దరఖాస్తు చేసే విధానం పై ఉద్యాన శాఖ అధికారులుపూర్తి స్థాయిలో వివరించా లన్నారు. ప్రాజెక్టు ఏర్పాటుకు ముందుకు వచ్చిన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు బ్యాంకు ల ద్వారా సత్వరమే రుణాలు మంజూరు అయ్యేలా ఉద్యాన అధికారులు, లీడ్ బ్యాంక్ మేనేజర్‌ను సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాల కంటే అదనంగా పీఎంఎఫ ఎమ్ఈ ద్వారా ఆహర శుద్ధి పరిశ్రమలు ఏర్పాటుకు అధికారులందరూ ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా ఉద్యాన అధికారి సుజాత, జిల్లా వ్యవసాయశాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు, పశుసంవర్ధక శాఖ జెడీ జేపీ వెంకటేశ్వర్లు, లీడ్ బ్యాంకు మేనేజరు మహిపాల్ రెడ్డి, నాబార్డు డీడీఎం జి.శరత్ బాబు, మెప్మా పీడీ వెంకటనారాయణ, శ్రేష్ఠ డైరక్టర్ సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్

ఉపాధి కార్మికులపై శీతకన్ను

వీక్షణం

మండుటెండల్లో పనులు చేయలేక ఉపాధి కార్మికులు అల్లాడిపోతున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ప్రకారం కూలీలకు ప్రభుత్వం అందించాల్సిన కనీస సౌకర్యాలు కల్పించడం లేదు.గుంటూరు, పల్నాడు జిల్లాలో ఉపాధి కార్మికులు పొలాల వద్ద మట్టి పనులు చేసేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 9 గంటలకే వేసవి తీవ్రత పెరుగుతోంది. వడగాల్పులు పెరిగాయి. ఉక్కపోతతో పనుల్లో ఉన్న కార్మికులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. కార్మికులు పనిచేసే కనీస సౌకర్యాలు కల్పించాలని చట్టంలో పేర్కొన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. జిల్లా స్థాయి అధికారులు ఎవ్వరూ క్షేత్రస్థాయికి వచ్చి పరిశీలన చేయడం లేదు. సూపర్ వైజర్ల పర్యవేక్షణలోనే పనులు జరుగుతున్నాయి. వేసవి వల్ల అస్వస్తతకు గురికాకుండా ఉండేందుకు టెంట్లు, తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు, ఫస్టు ఎయిడ్ బాక్సులు అందుబాటులో ఉంచాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. పనులు జరిగే ప్రదేశంలో పలుగు,పారల వినియోగంలో దెబ్బలు తగలడం, పాములు, ఇతర విషజీవాల కాటుకు గురయినా వారంత వారే ప్రథమ చికిత్సలు చేసుకోవడం తప్ప అధికారులు ముందస్తు ఏర్పాట్లు ఏమీ చేయడం లేదు. ఎండ వేడిమిని ఉపశమనం పొందేందుకు స్వల్ప విశ్రాంతి కోసం గతంలో టెంట్లు వేసే వారు.ఇప్పుడు కనీసం టెంట్లు వేయడం లేదు.

ఉదయం 11 గంటలకన్నా పనులు ముగించి కార్మికులను నీడ ప్రదేశానికి తీసుకువెళ్లాలి.కానీ చాలా చోట్ల 11 గంటల తరువాత కూడా పనులు చేయిస్తున్నారు. పనులు పూర్తి చేసిన తరువాత ఫోటోలను అప్‌లోడ్ చేయాలని మధ్యాహ్నం 12 గంటలవరకు అక్కడే ఉండమని సిబ్బంది వారిని గంటల తరబడి ఎండలో నిలబెడుతున్నారు. ఉపాధి పనుల్లో 40 శాతం నిధులు మెటీరియల్ కాంపొనెంట్‌కు కేటాయించడం వల్ల 60 శాతం నిధులతో కూలీలకు పని దినాలు తగ్గిపోతున్నాయి.

పల్నాడు జిల్లాలో 87,35,991 పనిదినాలు, గుంటూరు జిల్లాలో 30,85,104 పనిదినాలు కల్పించనున్నారు. గుంటూరు జిల్లాలో పట్టణ ప్రాంతాలు ఎక్కువగా ఉండటం వల్ల పనిదినాలు సంఖ్యాబాగా తగ్గించారు. అలాగే ఉపాధి హామీ చట్టం ప్రారంభం అయినప్పటి నుంచి ఎండా కాలంలో 20 నుంచి 30 శాతం సొమ్ము అలవెన్సు ఇచ్చే వారు. ఇటీవల ఈ అలెవెన్సును రద్దు చేశారు. రోజుకు రూ.272 కనీస వేతనం ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.230 నుంచి రూ.250 మాత్రమే కూలీలకు అందుతున్నాయి. ఇందుకు సంబంధించిన పేస్లిప్పులు ఇవ్వడం లేదు.కూలికి ఎంత వేతనం దక్కింది. ఇతర అలవెన్సులకు ఎంత ఇచ్చారో తెలుసుకునేందుకు వీలుగా పే స్లిప్పులు ఇవ్వాలని కార్మికులు కోరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. పనిచేసే చోట భద్రత, మంచినీళ్లు, టెంట్ రానుపోను ఛార్జీలు, గునపం, పార, తట్ట ఇవ్వాల్సి ఉండగా కార్మికులే ఎవరి వస్తువులను వారు తెచ్చుకుంటున్నారు. కార్మికులకు సమ్మర్ అలవెన్సు పునరుద్ధరించాలని గత సోమవారం గుంటూరుకలెక్టరేట్ వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నానిర్వహించారు. కానీ అధికారుల నుంచిస్పందనలేదు.

తాడేపల్లి,మంగళగిరి, తుళ్లూరు మండలాల్లో ఉపాధిపనులు జరగడం లేదు. గత 15 రోజులుగా తుళ్లూరు,మంగళగిరి మండలాల్లో పేదలకు ఇళ్ల స్థలాలకు 25 లేఅవుట్‌లను ఏర్పాటు చేసినా ఈ పనులన్నీ కాంట్రాక్టరుకే అప్పగించారు తప్ప ఉపాధి కార్మికులకు కనీస ప్రాతినిధ్యం కల్పించలేదు. దీంతో ఈమూడు మండలాల కార్మికులు ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నారు.

(ఎవిడి శర్మ)